సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
శనివారం 1 మార్చి 2025 : పేజీలు 8

# అరే... బిల్డప్ బాబాయ్‌లు



-ఓటు వేయలేరు... వేయించలేరు...

-తాతల కాలం నాటి సంగతులు చెబుతూ హంగామా,,,

-ఖద్దరు నలగకుండా రాజకీయాలు,,,

-కొత్త నాయకులు వస్తే చాలు ఎగబడి పోతారు,,,

-పని తక్కువ ,,,బిల్డప్ ఎక్కువ,,, -రాజంపేట నియోజకవర్గంలో వీరి హవానే ఎక్కువ

మార్కెట్లోకి కొత్తబాబా వస్తే భక్తులు ఎలా ఎగబడిపోతారో అలాగే రాజంపేట నియోజక వర్గం లో కొందరు బిల్డప్ బాబాయ్‌లను చూస్తే నవ్వు వస్తుంది.నియోజకవర్గం లోని కొన్ని మండలాలలో కొందరు బిల్డప్ బాబాయ్‌లు ఖద్దరు నలగకుండా,రూపాయి ఖర్చు కాకుండా ఎవరో ఒకరి నెత్తిన చేతులు పెట్టడం హంగామా చేస్తూ తిరగడం,బిల్డప్ కొట్టడం తప్ప వీరి వలన పార్టీకిగాని, నమ్ముకున్న నాయకులకుగాని పైసా ఉపయోగం ఉండదు.నేరుగా చెప్పాలి అంటే పతి వ్రత పరమాన్నం వండితే నెలరోజులు చల్లారదు అనే సామెత లాగా వీళ్లు ఎన్ని ఏళ్లు పార్టీ లో ఉన్న ఒక్కఓటుకూడా పడే అవకాశం లేదు. అలా ఉంటుంది వీరి వ్యవహారం.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** గతంలో మేము పొడిచాం, పలానా నాయకుల దగ్గర పదవులు చేపట్టాం, తాము సీనియర్ నాయకులు, మా వెనక ఇంత మంది ఉన్నారు అంటూ రాజంపేట నియోజకవర్గంలో కొందరు నాయకులు ఇస్తున్న బిల్డప్ లు చూస్తుంటే అరే మళ్ళీ బిల్డప్ బాబాయ్‌లు రాజకీయాలలో వెలుగుతు న్నరే అని ప్రజలు చమత్కరించుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో రాజంపేట నియోజకవర్గంలోని



కొన్ని మండలాల్లో నాయకులు చేస్తున్న హంగామా అంతా ఇంతాకాదు. ఖద్దరు నలగకుండా,పార్టీకి పావలా ఉపయోగం చెయ్యకుండా, ప్రతిపక్షంపై పోరాడకుండా, నిత్యం స్వపక్షాన్ని ఇబ్బందులు చేసేలా రాజకీయాలు చేయడం ఈ బిల్డప్ బాబాయ్ ల పని. ఎవరైనా సామాన్య ప్రజలు చూస్తే మాత్రం అమ్మో ఈయన పెద్ద నాయకుడే అని అనుకుంటారు. అయితే పార్టీలో వారికి ఉన్న సత్తా చూస్తే మాత్రం అరే వీడు బిల్డప్ బాబాయ్ రా అంటూ సామాన్యులకు కూడా స్పష్టంగా అర్థం అవుతుంది. మరి పనికిరాని వస్తువులు, కాలం చెల్లిన వస్తువులు ఇంటిలో ఎన్ని

మిగతా 2లో

# ఆకేపాటి షాక్

## -ఎమ్మెల్యే డాక్యుమెంట్ రద్దు



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు పేర్లతో ఉన్న భూముల డాక్యుమెంట్లను రాజంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తహసిల్దార్ పీర్ మున్ని, సబ్‌రిజిస్టార్ శ్రీనివాసులు శుక్రవారం రద్దు చేశారు. 2023 సంవత్సరంలో ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, జ్యోతమ్మ, అనిల్ కుమార్ రెడ్డి, సుజనల పేరుతో డాక్యుమెంట్ నెంబర్.. 1773,1768,1767,1774,1770,1769,1762 రిజిస్టర్ అయ్యాయి.

మిగతా 2లో

# పోసానికి 14 రోజుల రిమాండ్



వివరాలు 2లో






# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలి

- పేదరిక నిర్మూలనలో భాగంగా పి-4 సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

- ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి - అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశం




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 సర్వేను సమర్ధ వంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను ఆదేశించారు.శుక్రవారం మదనపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మండలంలో నిర్వహిస్తున్న పి4 సర్వే, పిజిఆర్ ఎస్ ద్వారా మరియు రీసర్వే,రెవిన్యూ సదస్సులలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యల అర్జీల పరిష్కార ప్రగతిపై తహసీల్దార్,ఆర్ఐ,మండల సర్వేయర్,విఆర్ఓలతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది దిగువన ఉన్న 20 శాతం మందిని దత్తత తీసుకొని పేదరికం నిర్మూలించే దిశగా ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, లబ్ధిదారుల గుర్తింపులో సర్వేను సమర్ధవంతంగా కొనసాగించాలన్నారు. త్వరితగతిన వందశాతం సర్వే పూర్తి చేయాలని చెప్పారు.అలాగే పిజిఆర్ఎస్ మరియు రెవిన్యూ సదస్సులో అందిన అర్జీలను కూడా నిర్ణీతకాల పరిమితిలోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు.ఇందులో భాగంగా రెవెన్యూశాఖకు సంబంధించి భూమి సమస్యలపై సదస్సుల్లో వచ్చినమొత్తం అర్జీలు ఎన్ని పరిష్క రించారు,ఎన్ని పెండింగులో ఉన్నాయని ఆరా తీశారు. పెండింగులో ఉన్న వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ దరఖాస్తులు అన్నిటిని నాణ్యతతో వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి ఐవీఆర్ఎస్ ద్వారా కూడా ప్రజల స్పందన కూడా తెలుసు

మిగతా 2లో

## పోసాని ఎట్టకేలకు రాజంపేట సబ్ జైలుకే

**- ఆరు గంటలపాటు వాదనలు**



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:**చలనచిత్ర నటుడు, సినీ రచయిత, నిర్మాత పోసాని కృష్ణ మురళికి రైల్వే కోడూరు సివిల్ కోర్టు జడ్జి 14 రోజులపాటు రిమాండ్ విధించారు. గురువారం మధ్యాహ్న సమయంలో ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో పోసానిని అధికారులు తీసుకువచ్చి అటు తర్వాత డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించి ఎస్పి విద్యాసాగర్ నాయుడు విచారణ చేసిన అనంతరం రాత్రి 9:30 గంటలకు రైల్వే కోడూరులోని సివిల్ కోర్టు జడ్జి వద్ద పోలీసులు హాజరు పరిచారు. పోసాని తరపున ప్రముఖ వైసీపీ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి బైలు పిటిషన్ వేసి వాదనలను వినిపించారు. రాత్రి మూడు గంటల వరకు జరిగిన వాదనాలలో అనంతరం జడ్జి పోసాని కృష్ణ మురళికి 14 రోజుల రిమాండ్ విధించారు. శుక్రవారం తెల్లవారుజామున ఐదున్నర గంటలకు ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఆయనను రాజంపేట సబ్ జైలుకు తరలించారు. కట్టు జట్టమైన భద్రతా ఏర్పాట్లతో పోలీసు బృందం పోసానిని రాజంపేటకు తరలించారు.

## పోసాని మురళీకృష్ణకు 14 రోజులు రిమాండ్

**రాజంపేట మేజర్ న్యూస్:** ప్రత్యర్థి నాయకులను తీవ్రస్థాయిలో దూషించినందుకు గాను సినీ నటుడు పోసాని మురళి కృష్ణకు రైల్వే కోడూరు మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారు. అన్నమయ్య జిల్లా పోలీసులు నమొన్న సాయంత్రం హైదరాబాదులో సినీ నటులు పోసాని మురళిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయనను జిల్లా ఎస్పీ గురువారం 9 గంటల పాటు విచారించి రైల్వే కోడూరు కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో శుక్రవారం తెల్లవారుజాము ఐదు వరకు వాదనలు జరిగాయి. విచారణ పూర్తికాగానే మెజిస్ట్రేట్ పోసాని కృష్ణ మురళికి 14 రోజు రిమాండ్ విధించారు. పోసాని తరపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. పోలీసులు ఫార్మాలిటీస్ అన్ని పూర్తి చేసిన తర్వాత మురళీకృష్ణ కు శుక్రవారం రాజంపేట సబ్ జైలుకు తరలించారు.

## రెవెన్యూ అధికారులపై దాడి చేసిన నిందితుడు అరెస్ట్

**- వివరాలను వెల్లడించిన డీఎస్పీ కొండయ్య నాయుడు**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై దాడి చేసిన కబ్జాదారుడిని శుక్రవారం మదనపల్లె తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ మేరకు స్థానిక తాలూకా పోలీస్ స్టేషనులో డిఎస్పీ కొండయ్య నాయుడు నిందితున్ని అరెస్టు చూపిస్తూ వివరాలను మీడియాకు వెల్లడించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మదనపల్లి మండలం,కొండామర్రిపల్లె పంచాయతీ,దేవతానగర్ సర్వే నంబర్ 1029లో స్థానికంగా ఉంటున్న చలపతి ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలను చేపట్టడంతో సమాచారం అందుకున్న ఆర్ఐ శేషాద్రి రావు,వీఆర్వో ప్రసాదు లు 26వ తేదీ సంఘటన స్థలానికి వెళ్లారు.జెసిబితో అక్రమాలను తొలగించే ప్రయత్నం చేయగా చలపతి తన అనుచరులు ప్రదీప్,రమణయ్యలు రెవెన్యూ అధికారులపై దాడి చేశారు.వేట కొడవళ్లతో హత్యాయత్నానికి పాల్పడ్డారు.అంతేకాకుండా జెసిబికి నిప్పు పెట్టి,అద్దాలను ధ్వంసం చేస్తారన్నారు.రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అనంతరం నిందితుడు ప్రధాన నిందితుడు చలపతిని రెండు రోజుల్లోనే అరెస్టు చేసినట్లు డిఎస్పి వెల్లడించారు.రెవెన్యూ అధికారులపై ఎవరైనా దాడులకు పాల్పడినా,విధులకు ఆటంకం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితే ఉపేక్షించేది లేదని ప్రతి ఒక్కరు చట్టానికి లోబడే వ్యవహరించాలని డిఎస్పీ తెలిపారు.చలపతిని అరెస్టు చేశామని,మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారిని కోసం గాలిస్తున్నామని,త్వరలో అరెస్ట్ చేసామని డిఎస్పి తెలిపారు.

## కార్ బైక్ ఢీ ఒకరికి గాయాలు.

**నందలూరు మేజర్ న్యూస్:** కడప రేణిగుంట హైవే రోడ్డు నందలూరు వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ వద్ద రోడ్డుపై మలుపు తిరుగుతున్న కారును దుర్గాపురం నుండి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు నవీన్ (24) కారును ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారునికి గాయాలు కాగా స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడిన వ్యక్తిని రాజంపేట ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ కు తరలించినట్టు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఆకేపాటికి షాక్...ఎమ్మెల్యే డాక్యుమెంట్ రద్దు

**(మొదటి పేజీ తరువాయి)**అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రాజంపేట తాసిల్దార్ ఉత్తర్వులు మేరకు సబ్ రిజిస్టర్ వీటిని రద్దు చేశారు. ఆకేపాటి జ్యోతమ్మ తన భర్త ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి డాక్యుమెంట్ నెంబర్ 17 73/2023- 814/3 సర్వే నెంబర్ లో 4 ఎకరాలు 2023 లో రిజిస్టర్ చేశారు. అలాగే ఆకేపాటి సుజన తన భర్త ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి కి 814/4 సర్వే నెంబర్ లో 5. ఎకరాలు, 815/1 సర్వే నెంబర్ లో 3.79 ఎకరాలు రిజిస్టర్ చేశారు. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తన తమ్ముడు అనిల్ కుమార్ రెడ్డి పేరుతో 815 /2. సర్వేనెంబర్ లో 5 ఎకరాలు రిజిస్టర్ చేశారు. ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి తన భార్య ఆకేపాటి సుజన పేరుతో 816/2 సర్వే నెంబర్ లో 4.30 ఎకరాలు, 56/8 సర్వే నెంబర్ లో 5.68. ఎకరాలు రిజిస్టర్ చేశారు. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తన భార్య ఆకేపాటి జ్యోతమ్మ పేరుతో 5/9. సర్వే నెంబర్ లో 2.35 ఎకరాలు రిజిస్టర్ చేశారు. వీటన్నింటినీ తహసిల్దార్ పీర్ మున్ని స్వయంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో కూర్చొని రద్దు చేశారు.



## అరే.... బిల్డప్ బాబాయ్‌లు....

**(మొదటి పేజీ తరువాయి)**ఉన్నా స్థలం భర్తీ చేయడం తప్ప వాటి వల్ల ఏమీ ఉపయోగం ఎలా ఉండదో , టిడిపిలో ఉన్న ఇలాంటి బిల్డప్ నాయకుల వల్ల కూడా పార్టీ కి ఉపయోగమే ఉండదు అని కార్యకర్తలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రూపులు తయారు చేయడమే వీరి లక్ష్యం,,,**

రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో చిన్న చిన్న ఇబ్బందులు ఉండొచ్చు కానీ నాయకులు మాత్రం తెలుగుదేశం పార్టీ విధివిధానాలను, ఆదేశాలను తప్పనిసరిగా గౌరవించాల్సిందే. అయితే ఈ విధానాన్ని పాడు చేసేందుకు కొందరు బిల్డప్ బాబాయ్ లు మాత్రం కంకణం కట్టుకొని మరి నారధుల్లా తిరుగుతుంటారు. ఏ నాయకుడు కనిపిస్తే ఆ నాయకుడికి ఇతర నాయకుల పై కంప్లైంట్ చేయడం, అమరావతికి వెళ్లి పార్టీ నాయకుల కు కంప్లైంట్ చేయడం, ఆ ఫోటోలను బయటికి విడుదల చేసి తాము గొప్ప నాయకులమని చెప్పుకుంటూ, స్థానికంగా ఆదాయ మార్గాలను వెతుక్కోవడం ఈ బిల్డప్ నాయకుల పని. పార్టీకి పనికి వస్తారు అని ఆలోచించి పార్టీ కొందరి నాయకుల పట్ల సర్దుకుని వెళ్తున్నా ఆ నాయకులు మాత్రం తమ హంగామా తో, బిల్డప్పులతో తామే పెద్ద గొప్ప నాయకులమని చెప్పుకుంటూ తిరుగుతుండడం రాజంపేట నియోజకవర్గంలో అధికంగా కనిపిస్తోంది. మొత్తానికి బిల్డప్ నాయకుల జోరుతో నిజంగా పనిచేసిన అసలైన కార్యకర్తలు బేజారవుతున్నారు.

**ఎక్కడ దొరికితే అక్కడ దూరేయ్**

రాజంపేట నియోజకవర్గం లోని కొందరు కాలం చెల్లిన నాయకులు ఎక్కడ అవకాశం వస్తే అక్కడ దూరిపోతున్నారు. ఒక నాయకునితో పని ఉంటే ఆయనకు దగ్గరవడం, ఆయనతో పని కాకపోతే మరొకరికి దగ్గరవడం, ఆయనతోనూ పని కాకపోతే ప్రతిపక్ష పార్టీతోనైనా చేతులు కలిపి వారికి మద్దతుగా నిలవడం, ఇలా ఈ బిల్డప్ బాబాయ్ ల దెబ్బకి అసలు ఎవరు మన ఎవరు తన అని విషయం తెలుసుకోవాలంటే రాష్ట్ర నాయకులతో పాటు, జిల్లా , నియోజవర్గ నాయకులకు కూడా అర్థం కాని పరిస్థితి.మరి ఈ బిల్డప్ ల వలన పార్టీ కి నాలుగు ఓట్లు వస్తాయా అంటే చెడ్డ పేరు తప్ప ఏమి ఉపయోగం ఉండే పరిస్థితి లేదు.పోనీ ఎలక్షన్ లో బూత్ దగ్గర కు వెళ్లి అయినా నాలుగు ఓట్లు వేయిస్తారా అంటే మీరు వెళ్ళండి నేను వస్తా అని చెప్పి ప్రతిపక్ష పార్టీలతో బేరం ఆడుకునే పరిస్థితి ఈ బిల్డప్ నాయకులది. మరి ఈ బిల్డప్ నాయకులను ఎంత త్వరగా కంట్రోల్ లో పెడితే టిడిపి కి అంత మంచిదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.కొసమెరుపు ఏమిటంటే ఇలాంటి నాయకులు అందరు కేవలం టిడిపి అధికారం లో ఉన్నపుడు మాత్రమే బయట దర్శనం ఇస్తారు.ప్రతి పక్షంలో ఉంటే కనిపించడం కాదు కాదా పార్టీ ఆఫీసు గడప కూడా తొక్కరు.పాపం వీరి దెబ్బకు ఎంత మంది బలవ్వలో ఏమో,,,మొత్తానికి పొలిటికల్ కమెడియన్స్ కామెడీ జబర్దస్త్ నీ దాటి పోతుంది.

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలి

**(మొదటి పేజీ తరువాయి)**కుంటున్నారని,అర్జీల పరిష్కారంలో ఎక్కడా నిర్లక్ష్యం చూపరాదని,నాణ్యతతో పరిష్కరించాలని చెప్పారు.

**ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి :**

మండలంలో ప్రభుత్వ భూములకు తప్పనిసరిగా రక్షణ కల్పించాలన్నారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే ఎలాంటి ఉపేక్ష లేకుండా వెంటనే స్వాధీనం చేసుకోవాలని సూచించారు.కొండల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములకు తగిన రక్షణ కల్పించాలన్నారు. ఆక్రమణదారులు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. హౌస్ సైట్స్ పరిశీలన ప్రగతిపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.సర్వే పక్కాగా చేయాలని,ఒక్కరు కూడా అనర్హులు ఉండరాదన్నారు.ఇందులో ఎవరి ప్రలోభాలకు లోనుకారాదని సూచించారు.సమాజంలో పేదవారికి సహాయం చేయడమే ఉద్యోగుల బాధ్యతని,దీనిని దృష్టిలో ఉంచుకొని తమవంతు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,తహసిల్దార్ ధనుంజయులు,ఆర్.ఐ,మండల సర్వేయర్,వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.



## 4-10 శతాబ్దం నాటి ఆదిమానవుల 15 శాసనాల నకళ్ళు సేకరణ

**-భారత పురావస్తుశాఖ ఎపిగ్రఫీ డైరెక్టర్ డాక్టర్ మునిరత్నం రెడ్డి**

**సిద్దవటం మేజర్ న్యూస్:**లంకమల అభయారణ్యంలో 4-10 శతాబ్దం నాటి ఆదిమానవుల 15 శాసనాల నకళ్ళను సేకరించినట్లు భారత పురావస్తుశాఖ ఎపిగ్రఫీ డైరెక్టర్ డాక్టర్ మునిరత్నం రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ సిద్దవటం రేంజ్ లోని లంకమల అభయారణ్యంలో వెలుగు చూసిన ప్రాచీన కాలపు శాసనాలపై భారతీయ పురావస్తుశాఖ పరిశోధన, అధ్యయన బృందం శుక్రవారం సిద్ధవటం రేంజ్ లోని నిత్యపూజకోన, అక్కదేవతల కొండపై శాసనాలు, గుహలు, రాతి విగ్రహాలను పరిశీలించడం జరిగిందన్నారు. సిద్ధవటం నుంచి పంచలింగాలకోనకు చేరుకుని అక్కడి నుంచి సుమారు 4 కిలోమీటర్లు కాలినడకన నిత్యపూజ కోనకు చేరుకోవడం జరిగిందన్నారు. అక్కదేవతల కొండ నుంచి సుమారు 2200 అడుగుల ఎత్తుకు వెళ్లి అక్కడ ప్రాచీన మానవులు నడయాడిన జాడలు, వెలుగులోకి వచ్చిన ఆధారాలను కాపీ చేయడం జరిగిందన్నారు. మైసూర్ లోని ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్లిన అనంతరం చరిత్రను పరిశోధించి అధ్యయనం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేంజర్ బి కళావతి, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, పురావస్తుశాఖ అధికారులు పాల్గొన్నారు.





## జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పీలేరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల



**పీలేరు మేజర్ న్యూస్ :** పట్టణం లో ని, అయ్యప్ప రెడ్డి కాలనీ, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఫౌజియా బేగం మాట్లాడుతూ, భారతదేశానికి గర్వకారణమైన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న తన ప్రఖ్యాత "రామన్ ఎఫెక్ట్" అనే విప్లవాత్మక కనుగొనుగురించిని ప్రపంచానికిఅందించినవిషయాన్ని వివరించారు. ఆయన అద్భుతమైన విశ్లేషణతో విజ్ఞానశాస్త్రంలోకొత్త ఒరవడిని సృష్టించారని, ఆయన స్మృతిని సజీవంగా ఉంచేందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28ను జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ శాస్త్ర ప్రదర్శనలు నిర్వహించారు. వారు తయారు చేసిన రసాయన, భౌతిక, జీవశాస్త్ర సంబంధిత మోడల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యా ర్థినులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిం చడంతో ఉపాధ్యాయులు వారిని అభినందిం చారు. విద్యార్థినులలో శాస్త్రస్నేహాన్నిపెంపొందించేందుకు ఇటు వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఉపాధ్యాయులు అభిప్రాయ పడ్డారు. విద్యార్థినులు పరిశోధనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని, భారత దేశ భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులువై. విజయ కుమారి, సౌజన్య, జీవశాస్త్ర ఉపాధ్యాయులు జానం సుజాత, శ్రీకళ, బోధనా సిబ్బంది ఉమామహేశ్వరి, రాధా రాణి, జి. విజయ కుమారి, ఇంద్రాణి, గంగయ్య, రామరాజు, రెడ్డి దీపారాణి, ప్రసన్న లక్ష్మి, స్కూల్ అసిస్టెంట్ (వ్యాయామ విద్య) సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులో చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద వెలుగు ప్రత్యేక పాఠశాల నందు ఆర్.సరోజమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు తిరుపతి డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్ సర్వేర్ వెంకటరత్నం,భర్త ఆర్.శ్రీరాములు చిన్నారులకు వృద్ధాశ్రమంలోని వృద్ధ మహిళలకు అన్నదానకార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సరోజమ్మ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం వెలుగు సంస్థ నందు నిర్వహించినందుకు సర్వేయర్వెంకటరత్నం,ఆర్.శ్రీరాములుకుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం యం.ఉదయ్ మోహన్ రెడ్డి దాతలనుశాలువాతోసత్కరించిమెమొంటోలనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి, వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది,చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.



## మైనార్టీలు అల్పసంఖ్యాక వర్గాల వారికి బడ్జెట్‌లో పెద్దపీట



మైనార్టీ నాయకుడు గుల్జార్ భాష

**రాజంపేట,మేజర్ న్యూస్ :** 5434 కోట్ల రూపాయలు మైనార్టీల అభివృద్ధి కోసం, మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కేటాయించడం పట్ల మైనార్టీల హక్కుల పరిరక్షణ సమితి రాజంపేట నియోజకవర్గం ప్రెసిడెంట్ జి గుల్జార్ భాష హర్షం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం బడుగు బలహీన మైనార్టీ ఎస్సీ ఎస్టీలను మభ్యపెట్టిందని తెలియజేశారు. వాళ్ల అభివృద్ధికి ఏమాత్రం సహకరించని వైసిపి ప్రభుత్వం నామ్ కే వాస్తేగా నా ఎస్సీ, నా బిసి, నా ఎస్టి, నా మైనార్టీలు, అని మోసపుచ్చిన జగన్ ప్రభుత్వం, గత వైసిపి హయాములో మైనార్టీలకు నామమాత్రపు బడ్జెట్ను. కేటాయించి ఆ కేటాయింపులు కూడా పక్క ద్రో పట్టించి తన బటన్ లను ఉపయోగించిన జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, కూటమి అధినేత చంద్రబాబు నాయుడు సారద్యములో శాఖల వారీగా కేటాయింపులో బడ్జెట్లో 5434 రూపాయల కోట్లు కేటాయించడం చరిత్రలో మైళ్ళు రాయి అని, మైనార్టీల గుండెల్లో చిరకాలము నిలిచిపోయిన మైనార్టీల సంక్షేమ మంత్రులు ఎన్ఎండి ఫరూక్ చొరవతో యావత్ ఆంధ్ర ప్రదేశ్ లోని మైనార్టీలందరూ జయహో చంద్రన్న జయహో కూటమి అని నినందిస్తున్నారని గండికోట గుల్జారు భాష తెలియజేశారు.

## విజ్డమ్ సెంట్రల్ స్కూల్‌లో విజ్ఞాన విస్ఫోటనం - రేపటి శాస్త్రవేత్తలకు వేదికైన సైన్స్ ఫెయిర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** నిన్నటి తరం కలలు, నేటి తరం సృజనాత్మకత, రేపటి తరం ఆవిష్కరణలు... ఈ మూడు మేళవించిన అద్భుత దృశ్యానికి రైల్వే కోడూరులోని విజ్డమ్ సెంట్రల్ స్కూల్ వేదికైంది. ఫిబ్రవరి 28, 2025న జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) విద్యార్థుల ప్రతిభాపాటవాలకు అద్దం పట్టింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ టి. ప్రదీప్ విద్యార్థుల ఆలోచనలకు, ఆవిష్కరణలకు ముగ్ధులయ్యారు. వారి స్ఫూర్తిదాయక ప్రసంగం విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. టి. ప్రియాంక ప్రత్యేక ఉపన్యాసం సైన్స్ ప్రాముఖ్యతను తేటతెల్లం చేసింది. పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక ఆవిష్కరణలు, ఆరోగ్య పరిరక్షణ వంటి సమకాలీన అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. విజ్డమ్ సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ టి. ప్రదీప్, ప్రిన్సిపల్ శ్రీమతి టి. ప్రియాంక గారు, పాఠశాల అడ్మిన్ డైరెక్టర్ శ్రీ టి. మదన్ , అకాడమిక్ ఇన్చార్జ్ శ్రీ పి. ముఖేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సైన్స్ ఫెయిర్ ను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు గర్వంతో ఉప్పొంగిపోయారు.



## అట్టహాసంగా జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం

– రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన ప్రభుచరణ్



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక 37వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు చరణ్ ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు,రొట్టెలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1988 ఫిబ్రవరి 28న పలువురు మేధావులతో జనవిజ్ఞాన వేదిక ఆవిర్భవించిందని, అప్పటి నుండి అప్రతిహ తంగా ప్రజా సైన్స్ ఉద్యమాన్ని నడుపుతోందన్నారు. ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను పారద్రోలడం,జీవవైవిధ్యాన్ని కాపాడటం, పర్యావరణ రక్షణకు పాటుపడటం,శాస్త్ర పరిశోధనలను ప్రోత్సహించడం వంటి ఆశయాలను కొనసాగిస్తోం దన్నారు. భారత రాజ్యాంగంలోని 51ఏ (హెచ్) ప్రకారం ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి నిరంతరం జన విజ్ఞాన వేదిక కృషి చేస్తోందన్నారు. ఉత్తమ పౌర సమాజం కోసంపనిచేస్తున్నసైన్స్‌ప్రచారసంస్థ జనవిజ్ఞాన వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలక్ష్మి,నర్సులు నీలిమ,రజిత ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విజడమ్ విద్యాసంస్థలలో ఘనంగా సైన్స్ డే వేడుక



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు గాంధీనగర్ నందలి విజేడమ్ సీబీఎస్ ఈ మరియు కొత్తబజార్ నందలి విజ్ డమ్ సెంట్రల్ స్కూల్ నందు ఘనంగా నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిబిఐ జేడి లక్ష్మీ నారాయణ ఐపీఎస్ ముఖ్య ఆతిథిగా హజరై పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమునాలను తిలకించి విద్యార్థు లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ నందు ఆసక్తి పెంచుకోని, భావి భారత సైంటిస్టీలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే ఈ వేడకల నందు విజడ్డం విద్యాసంస్థల ఛైర్మెన్ ప్రదీప్ ప్రసంగిస్తూ, విద్యార్థులు తమ విన్నుత ఆలోచలనలతో సైన్సారంగం నందు అధ్భుతాలనుసృష్టించాలనిసందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అడ్మిన్ డైరెక్టర్ మదన్మోహన్గారు, (ప్రిన్సిపాల్ 7. ప్రియాంక పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, పురప్రముఖులు మొదలగురు పాల్గొనడం జరిగినది.

## దర్జీల సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తాం

– కమిషనర్ జీ.వి.పల్లవి స్పష్టం

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** టైలర్స్ డేని పురస్కరించుకొని శ్రీలక్ష్మి వెంకటేశ్వర టైలర్స్ వెల్ ఫైర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతి చౌక్ బస్టాండులో ఏర్పాటు చేసిన టైలర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ జీ.వి.పల్లవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టైలర్లకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడంలో కృషి చేస్తుందని ఆమె తెలిపారు. అనంతరం టైలర్స్ సంఘం అధ్యక్షుడుతాజ్ బాషా మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తుల కారణంగా దర్జీలు ఉపాధి కోల్పోతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో అయినా దర్జీలకు ఫెడరేషన్,అలాగే ఇంటి స్థలాలతో పాటు పక్కా గృహాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ మహిళ టైలర్లు కొరకు ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్కుడుముశ్రీనివాసులు,నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి అలాగే బి.కొత్తకోటమండలంట్రెజరీజిల్లా వైస్ ప్రెసిడెంట్‌గోవింద్(మాస్‌టైలర్), ఉపాధ్య క్షుడు వెంకటరత్నంచిన్న (చిన్న టైలర్), కార్యవర్గ సభ్యులు,వెంకట్‌రమణ, పుష్పరాజు, సాదిక్, జఫ్రీజ్,ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మహాకుంభాభిషేక మహోత్సవం

– మూడురోజులపాటు జరుగనున్న కార్యక్రమాలు – మదనపల్లె ఆర్యవైశ్య సంఘం ప్రతినిధుల వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి మహాకుంభాభిషేక మహో త్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమ య్యా యి.శుక్రవారం వాసవీ కన్యకా పరమేశ్వరి అలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్య వైశ్యా సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్,కోశాధికారి సూరే గిరిధర్, కార్యదర్శులు దేవత సతీష్,జయం ప్రవీణ్ కుమార్,ఆర్యవైశ్యా యువజన సంఘం అధ్యక్షులు యల్లంపల్లి ప్రశాంత్, డిఎల్‌పి. గిరి,మువ్వల వెంకటేష్, ఆర్యవైశ్యా మహిళా సంఘంఅధ్యక్షురాలు ఒలేటి లక్ష్మి,కోశాధికారి కుసుమ కుమారితోపాటు ఆర్య వైశ్యా సంఘం, ఆర్యవైశ్యా యువజన సంఘం, ఆర్యవైశ్యా మహిళా సంఘం అనుబంధ సంఘాలు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు.శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి,వైశ్యకుల గురువులు శ్రీశ్రీ రామనాశ్రమ మహాస్వామిజీ, శ్రీశ్రీశ్రీ సమర్ధ సద్గురు దర్గామాతాజీ దర్గా స్వామిజీల దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమం జరుగు తుందన్నారు.ఇందులో భాగంగా ఫాల్గుణ శుద్ధ పాడ్యమి 28వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గురు ప్రార్ధన, మూలదేవత ప్రార్ధన,గోపూజ, గంగ పూజ,మహాగణపతి పూజ,స్వస్తివాచనము, పంచ గవ్యము,ఋత్వి కరణము,నాందీ మాతృకాపూజ, రక్షాబం ధనము,వాస్తు మండలారా ధనము,అంకురార్పణ,అగ్ని ప్రతిష్టాపన పూర్వక మహా గణపతి హోమం,వాస్తు హోమం,రక్షోజ్ఞ హోమం, వాస్తు బలి,మహా మంగళ హారతి,తీర్ధ ప్రసాద వినియోగం,1వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు సుప్రభాత సేవ,మహా గణపతి ప్రార్ధన, స్వస్తివాచనం, కళశస్థాపన, వేద పారాయణం,అగ్ని ప్రతిష్టా పూర్వక మహాగణపతి హోమం,నవగ్రహ హోమం,మృత్యుంజయ హోమం,నక్షత్ర శాంతి హోమం,లఘు పూర్ణాహుతి,మహా మంగళ హారతి,తీర్ధ ప్రసాద వినియోగం జరుగుతుందని తెలిపారు.అనంతరం 10 గంటలకు స్థానిక ఆర్య వైశ్యా కళ్యాణ మండపం నందు బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు.ఈ ర్యాలీకి ఆర్య వైశ్య యువత,ఆర్యవైశ్య మహిళామణులు తెల్ల బట్టలు ధరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య హాస్టల్ నుంచి మొదలయ్యే బైక్ ర్యాలీ అప్పారావు వీధి,బెంగుళూరు బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్,నీరు గుట్టువారిపల్లి,చౌడేశ్వరి మండపం,గొల్లపల్లి బైపాస్ రోడ్,సిటిఎం రోడ్డు చిత్తూరు బస్టాండు నెహ్రూ బజార్ మీదుగా మండపం వరకు కొనసాగుతుందని తెలిపారు.అదేవిధంగా మహా కుంభాభిషేక మహోత్సవం శ్రీకంచి కామకోటి పీఠాధి పతులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాముల అమృత హస్తములతో 2వ తేది ఆదివారం ఉదయం 9.58 గంటలకు శుభ మేష లగ్నమందు మహా కుంభాభిషేకం శాస్త్రోక్తం నిర్వహించబడునన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా టి.జి.వెంకటేష్ మాజీ రాజ్యసభ సభ్యులు, టి.జి.భరత్,ఏ.పి.రాష్ట్ర పరిశ్రమలు అండ్ వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి,యం.షాజహాన్‌బాషాశాసనసభ్యులు, దూండి రాకేష్, చైర్మెన్,ఏ.పిఆర్యవైశ్యవెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్, జి.భానుప్రకాష్ రెడ్డి,తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మరియు ఇతర ప్రముఖులు హాజరవు తున్నట్లు వారు తెలిపారు.కావున పట్టణ ప్రజలు,ఆర్యవైశ్యకులబాంధవులుపెద్దఎత్తున తరలివచ్చి తీర్ధప్రసాదాలు స్వీకరించి,అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శుక్రవారం నేషనల్ సైన్స్ డేను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా,భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ చంద్రశేఖర్,బి.టెక్ ఫస్ట్ ఇయర్ కో–ఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్,ఎన్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ రాజేష్ మరియు డాక్టర్ జగదీశ్ బాబులు సర్ సీవి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కమాల్ బాషా మాట్లాడుతూ ఈరోజు మన భారతీయ వైజ్ఞానిక ప్రతిభ ప్రపంచానికి తెలిసిన రోజుగా పరిగణిస్తామని,వైజ్ఞానిక రంగంలో నొబెల్ అందుకున్న దేశం మనదేనని ఆయన అన్నారు.ప్రతిష్టాత్మక దేశ పౌర పురస్కారం భారతరత్న అందుకున్న తొలి విజ్ఞాన కెరటం. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన వైజ్ఞానికయోధుడుఅని,ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సీవి రామన్ అగ్రగణ్యుడని అన్నారు.వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగనమని,అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనత సాధించారని,అంతేకాదు,విజ్ఞాన శాస్త్రంలో ఆ ఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ చరిత్ర సృష్టించారని కొనియాడారు.ఈరోజు మనంఆయననుస్మరించుకోవడంమనకుఎంతో గర్వ కారణమన్నారు. ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ అని,ఈ ఏడాది 'ప్రపంచ సంక్షేమం కోసం ప్రపంచ సైన్స్' అనే థీమ్‌ను తీసుకున్నారని, ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను,అంతర్జాతీయ రంగంలో పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది సూచిస్తుందన్నారు. భారతీయ శాస్త్రవేత్తల ఆవిష్కరణలు,పరిశోధనలు ప్రపంచం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా కోసం ఈ అంశం ఎంపిక చేశారని ఆయన వెల్లడించారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం : సైన్స్‌తో సమాజాభివృద్ధి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం మండల కేంద్రమైన ఎగువ పేటలో భారతీయ శాస్త్రవేత్తల స్ఫూర్తితో విద్యార్థులంతా భవిష్యత్తులో అద్భుతమైన సృష్టించాలని సిద్ధవటం ఎగువపేట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీరాములు అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన నమూనాలు, ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. ఆ తర్వాత సైన్స్ నందు క్విజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సభాధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నమూనాలు తయారు చేయడంలో ఇంకా బాగా ఎదగాలని అన్నారు . విద్యార్థులు మేధాసంపత్తిని పెంపొందించేందుకు విద్యా వైజ్ఞానిక సంబరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రామలింగరాజు, కె వీ సుబ్బారెడ్డి, డాక్టర్ హరి కొండయ్య, దత్తాత్రేయ శర్మ, ప్రసాద్ బాబు ,రవి, వెంకటసుబ్బయ్య ఇంకా ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు ,పాల్గొన్నారు.



# శ్రీ సాయి బాలాజీ హైస్కూల్‌లో సైన్స్ డే

– చిన్నారుల సైన్స్ పరికరాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరుపట్టణంలోని శ్రీ సాయి బాలాజీ హై స్కూల్ నందు శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా పాఠశాలలోని చిన్నారుల సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ బాబు ,డైరెక్టర్ శ్రీనివాసరాజు,హెడ్మాస్టర్‌వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా చిన్నారులకు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చిన్నారుల లో ఉన్న మేధస్సును బయటికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ముఖ్యంగా చిన్నారుల మేధా సంపత్తితో శాస్త్రవేత్తలుగా పెరిగే ఆలోచనలను వారిలో ఉత్పన్నం చేసేందుకు తమ పాఠశాల బోధన సిబ్బంది కృషి చేస్తున్నదని వారు అన్నారు. జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్ డే సందర్భంగాఇటువంటికార్యక్రమాలను చిన్నారులకు అవగాహన కల్పిస్తున్నామని వారు తెలియజేశారు.ముఖ్యంగా చిన్నారులు చేసిన ఈసైన్స్ఎగ్జిబిషన్ఎంతో అద్భు తంగా ఉన్నదనిముఖ్యంగాబాల్యదశలో మేదో సంపత్తిని వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొ న్నారు. కార్యక్రమంలోఉపాధ్యాయులుహరి, కొండేటి వెంకటయ్య, బాలరాజు, చామంతి, లీలావతి తోపాటుపాఠశాలచిన్నారులు పాల్గొన్నారు.

# సైన్స్‌తోనే మానవ మనుగడ



**రాజంపేట, మేజర్ న్యూస్ :** సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యం కాగలదని రాజు హైస్కూల్ సిఈ ఓ గుంటిమడుగు రఘురామ రాజు, హెడ్ మాస్టర్ మోహన్ రెడ్డి తెలిపారు. రాజు హై స్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లోనీ సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. చాలా మంది విద్యార్థులు డాక్టర్, ఇంజనీర్ కావాలన్న లక్ష్యాన్నిపెట్టుకుంటుటారనిఅయితే శాస్త్రవేత్తలుకావాలన్నలక్ష్యాన్నికూడా పెట్టుకోవాలన్నారూ. శాస్త్రవేత్తలు అయితే దేశానికి కూడాసేవచేసిన వారు అవుతారని తెలిపారు. అందువల్ల విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరి ప్రసాద్,వెంకటేశ్వర్లు, రమేష్ నాయుడు, శివ కుమార్,ప్రేమ్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



# సచివాలయం రెండులో కనీసం సిబ్బంది లేని వ్యవస్థ

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :**

రైల్వేకోడూరు మండలం స్థానిక సచివాలయం రెండులో కనీసం డిజిటల్ అసిస్టెంట్ లేని కారణంగా అక్కడి పనులు చాలా ఇబ్బందికరంగా మారాయి వివరాలు లోకెళ్తే వీఆర్వో సుబ్రహ్మణ్యం తెలిపిన మేరకు ఇక్కడ సిబ్బంది కొరత కారణంగా కనీస సేవల కూడా చేయలేని దృక్పథంలో ఉన్నామని వీలైనంత త్వరగా సచివాలయంలో సిబ్బందిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన మీడియావారు తెలియజేశారు.



# అర్హులైన వారికి సొంత నిధులతో పెన్షన్ పంపిణీ చేస్తున్న బత్యాల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నిరుపేదలైన ఎస్సీ,ఎస్టీ మరియు ఆర్థికంగా వెనుకబడిన వితంతు మహిళలను గుర్తించి 2024 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు ప్రతి నెల సుమారు 207 మందికి వెయ్యి రూపాయలు చొప్పున తన సొంత నిధులతో బత్యాల భరోసా పింఛన్లు పంపిణీ చేసి వారికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు. ఈరోజు 28-02-2025వ తేదీ శుక్రవారం నాడు రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ

### నిరుపేద మహిళలకు ఆర్థిక బాసటగా బత్యాల భరోసా

గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం నందు బత్యాల భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ పెన్షన్లు పంపిణీ చేశారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్ని సంక్షేమ పథకాలు ఏర్పాటు చేస్తూ ముందుకు వెళ్తున్నప్పటికీ ఆర్థికంగా వెసులుబాటు లేకపోవడం వల్ల కొన్ని కార్యక్రమాలు వెనుక పడుతున్నాయి. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇచ్చేంతవరకు తాను దృష్టికి వచ్చిన వారందరికీ సొంత నిధులతో పెన్షన్ ఇస్తానని బత్యాల తెలియజేశారు.మే నెల నుండి చంద్రబాబు నాయుడు పెన్షన్లు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఒకవేళ విధిలేని పరిస్థితుల్లో లేట్ అయిన వారందరికీ పింఛన్ వచ్చేంతవరకు తన సొంత నిధులతోనే పెన్షన్ అందజేస్తానని హామీ ఇచ్చారు.





# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు




**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం.దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో విజ్ఞాన దినోత్సవ వేడు కలను..ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులతో అలరించారు.. వివిధ డ్రై ఫ్రూట్స్ తోచేసిన.. శరీర అవయవాలు..,అట్ట ముక్కల తో చేసిన సర్వ మత సమ్మేళనాన్ని తెలిపే మసీదు, చర్చ్,గుడి నిర్మాణాలు, ఎర్రకోట, వివిధ రకాల ఇల్లు,ప్లాస్టిక్ బాటిల్స్‌తో చేసిన పెన్ స్టాండ్, పెన్సిల్ బాక్స్,సౌర కుటుంబ నమూనా, చంద్రయాన్ రాకెట్ మోడల్ ఎంతగానో అలరించాయి. పిల్లలు సైన్సు గురించి చేసిన సైన్సు సోది అందరిని ఆకట్టుకుంది.. ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ పిల్లలు మొదటి శాస్త్రవేత్తలు అని,వారిఆలోచనలకుమనం మార్గదర్శకత్వం ఇస్తే అద్భుతాలు చేయగల రని..రామన్ ఎఫెక్ట్ కనుగొన్న విజ్ఞాన శాస్త్ర చరిత్రలో ఒక చెరగని ఘట్ట మని అన్నారు.వివిధ ప్రాజెక్టులులో గెలిచిన విద్యార్థులకు బహు మతులు అందిం చారు..కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఈశ్వ రమ్మ, విద్యా ర్థులు,తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు



**గాలివీడు,మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన గాలివీడులో గౌతం పాఠశాల ,రవిచంద్ర సీనియర్ సెకండరీ స్కూల్ మరియు జూనియర్ కళాశాల లో విద్యార్థులు పలు రకాల సైన్స్ నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మండల వెటర్నరీ డాక్టర్ భాస్కర్ సైన్సు ప్రదర్శనలను తిలకించి విద్యార్థులు తయారు చేసుకుని వచ్చిన ప్రయోగాలపై అడిగి తెలుసుకుని విద్యార్థులను అభినందించారు. ముందుగా ఆయన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించి, ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటం కు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ కనుగుని భౌతిక శాస్త్రంలో ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహు మతిని సాధించారని ఆయన కొనియాడారు భారత ఖ్యాతిని నలు వైపులా విస్తరించారని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఏటా ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకొని విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూనాల మోడల్స్ ను ప్రదర్శించడం ఎంతో గర్వకారణంగా పేర్కొన్నారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మానేయుల్ , సైజూథామస్ ,పాఠశాల ప్రిన్సిపాల్ లిజా జాయ్,సైన్స్ ఉపాధ్యాయులు ఆంజనేయులు,స్వప్న, మీన ,అమ్మాజీ,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టరుని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీరామ్ చినబాబు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశా నికిగాను శుక్రవారం మదనపల్లి పట్టణానికి విచ్చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు.ఈ సందర్భంగా జిల్లాలో జరుగు తున్న అభివృద్ధి పనులపై వారిరువురు కాసే పు చర్చించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ యువఅధికారుల పనితీరుతో జిల్లాలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.కలెక్టర్‌శ్రీధర్ చామకూరి, సబ్ కలెక్టర్ మేఘ సరూప్, తహసీల్దార్ ధనుంజయులు వంటి చురుకైన అధికా రులతో ప్రజా సమస్యలు త్వరితగతిన పరి ష్కారమవుతున్నాయని కొనియాడారు. జిల్లా



అభివృద్ధికైఅధికారులకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు.అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేస్తూజిల్లానుప్రగతిపథంలో నడిపిస్తున్నా రని ఆయన కితాబునిచ్చారు. టి.కృష్ణప్ప నాయుడు (టికేఎన్),మల్లెం ప్రకాష్ నాయు డు,మహబూబ్ ఖాన్,మోడెం శివకుమార్ జిల్లా కలెక్టరుని కలిసిన వారిలో ఉన్నారు.

# విద్యార్థులు సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి





**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలోని సాయి విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట. రమేష్ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ రావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులపై సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు తమ సబ్జెక్టుల్లో ఉన్న ప్రకారం సైన్స్ ఫెయిర్ లో ప్రయోగాలు చేసి తమ ప్రతిభను లో నిరూపించుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కలిగించాలని సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు చేయించి సైన్స్ విభాగంలో మక్కువ కలిగించి అగ్రగామిగా నిలపాల న్నారు. సైన్స్ ప్రాజెక్టు చేసినందు వల్ల పిల్లలకు సమాజం పట్ల అవగా హన నడుచుకోవాల్సిన విధివిధానాలపై బాధ్యతలపై తెలుస్తా యన్నారు. సివి రామన్ భారతదేశంలోనే ఒక మంచి శాస్త్రవేత్తని ఆయన చేసిన ప్రయోగాలు, కృషి , ఆదర్శాలను, భావాలను ,వ్యక్తిత్వాలను విద్యార్థులు తప్పకుండా తెలుసుకోవాల న్నారు. రామన్ ఎఫెక్ట్ ధ్రువీకరించిన రోజునే జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత దేశంలో పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. నోబెల్ బహుమతి పొందిన వ్యక్తి సివి రామన్ అని కావున విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రయోగాలు చేస్తూ సైన్సు పై మంచి పట్టు సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శివ, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఒంటిమిట్ట చెరువు కమిటీ చైర్మన్ పాటూరు .గంగిరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు, బాలరాజు ,శివరాజు, మదన్ మోహన్ రెడ్డి, రోశయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# విశ్వం డిగ్రీ కళాశాలలో అట్టహాసంగా సైన్స్ డే వేడుకలు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో గల విశ్వం డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్స్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నట్లు ప్రిన్సిపాల్ సి.రఘు నాథరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా బీఎస్సీ బయోటెక్నాలజీ, బొటనీ కెమిస్ట్రీ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి.ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ సి.రఘు నాథరెడ్డిమాట్లాడుతూ సీవీ రామన్ ఆసియా ఖండంలోనే భౌతిక శాస్త్రంలో మొట్టమొద టిసారిగా నోబెల్ బహుమతి పొందారని వివరిస్తూరామన్ ఎఫెక్ట్ పరికరాన్ని తయారు చేయడానికి ఆనాడు 200 రూపాయలు ఉపయోగిం చినప్పటికి ఈనాడు ప్రపంచం మొత్తం ప్రసంసిస్తు న్నారు. భవిష్యత్తు కాలం లో విద్యా ర్థులు కూడా ఉన్నత స్థానాలకు చేరా లనికోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి.రఘునాథరెడ్డి, హెచ్.ఓ.ఎం. అనురాధ, నరసిం హులు,గంగ భవాని,నాగ రాజు,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యా ర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
1 మార్చి 2025

# పేషెంట్లు కూర్చోడానికి స్టీల్ కుర్చీలు ఏర్పాటు చేస్తాం

– మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్ల సౌకర్యార్థం స్టీల్ కుర్చీలను ఏర్పాటు చేస్తామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ తెలిపారు సిద్ధవటం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 18 తేదీన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగిందని అన్నారు ఆసుపత్రికి అదనంగా మూడు సీసీ కెమెరాలు ఆరోగ్య మిత్ర కౌంటర్ కు గ్యాస్ కటింగ్ ఏర్పాటు చేస్తామని ఆసుపత్రి ఆవరణంలో పార్కింగ్ ఏర్పాటు మొక్కలు నాటించే చర్యలు చేపట్టాలని వేసవికాలం దృష్టిలో పెట్టుకొని చలి వేంద్రం ఏర్పాటు చేసేందుకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో తీర్మానం చేశామని అని అన్నారు.

# నేడు ఎంపిడిఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండల సభా భవనం నందు శనివారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ నాగార్జున రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తో పాటు మండల స్థాయి అధికారులందరూ పాల్గొనాలని ఎంపీడీవో తెలిపారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు అందరూ సమగ్ర సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీవో నాగార్జున రావు తెలిపారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తాత్కాలిక తొలగింపు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని, మాధవరం,1 గ్రామపంచాయతీ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, రాజేష్ ను తాత్కాలికంగా విధుల నుండి తొలగించినట్లు ఉపాధి హామీ ఏపీవో నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి ఆదేశాల మేరకు ఇతనిపై తాత్కాలిక తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు 2023-24 సంవత్సరంలో ఇద్దరు హౌసింగ్ బిల్లుల సంబంధించి ఒకరికి బదులు మరొకరికి బిల్లులు చెల్లింపులు చేసినందుకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ను శుక్రవారం తాత్కాలికంగా విధుల నుండి తొలగించాము అని అన్నారు హసీనా బేగం బదులు, వెంకటలక్ష్మి ఇల్లు చూపించిన కారణంగా, పద్మావతికి బదులు, హమీద ఇల్లు చూపించినందుకు సంబంధిత డబ్బులు ఒకరిది మరొకరికి చెల్లించినందుకు అతనిపై వేటు వేశామని ఇదంతా సోషల్ ఆడిటింగ్ లో నిజాలు వెలుగులోకి వచ్చాయని అతనిపై గ్రామంలోవిచారణచేపట్టడం జరిగిందన్నారు అయితేఏడురోజుల్లో ఫీల్డ్ అసిస్టెంట్, రికవరీ డబ్బులు విజయవాడ సిఆర్డి కమిషనర్ చెల్లించికడపఉపాధిహామీ పీడీ కి సంజాయిషి ఇవ్వాలని ఏపీవో నరసింహులు అన్నారు

# మండల సర్వసభ్య సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరుకండి



ఎంపీడీవో ఫణి రాజకుమారి

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సిద్దవటంలో మార్చి 1 తేదీన శనివారం ఉదయం 11 గంటలకు మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయం సభా భవనంలో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు జడ్పిటిసి, మండల శాఖ అధికారులు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలియజేశారు

# పవిత్ర రంజాన్ నెలలో ఉర్దూ పాఠశాల వేళలు మార్చండి

ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం




**రామాపురం మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసంలో ఆంధ్రప్రదేశ్లోని అన్ని ఉర్దూ పాఠశాలలో పనివేళలు మార్చాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యక్షు సంఘం రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ మజురుల్ కోరారు. ముస్లిం ఉపాధ్యాయులకు అనుకూలంగా పని పాఠశాల వేళలో మార్చాలని కోరినారు పవిత్ర రంజాన్ నెలలో ముస్లిం ఉపాధ్యాయులు ఉపవాసాలు ఉంటారు అందువలన ఉదయం ఒక పూట బడి నిర్వహించాలని పాఠశాల ఉదయం 8.00 ,1.30 వరకు అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.

# గ్రామాల్లో మౌలిక వసతులపైన అధికారులు దృష్టి సారించండి



**పీలేరు మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో మౌలిక వసతుల పైన అధికారులు దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పీలేరు తాసిల్దార్ భీమేశ్వర రావు వెల్లడించారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పీలేరు మండలం , మేళ్లచెరువు గ్రామం ఎస్సీ కాలనీ నందు తహసిల్దార్ భీమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్ భీమేశ్వరరావు, ఎస్సై బాలకృష్ణ లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి గ్రామంలో ఉన్న అసమానతలను, వివక్షతను తొలగించాలన్న ఉద్దేశంతో నేడు ఈ ప్రాంతంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని కావున చట్టం ముందు అందరూ సమానమేనని ఎస్సీ, ఎస్టీ ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ, ఎంఎస్పి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్,జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, బోద ేషావలి, సి ఆర్ డి ఎస్ అధ్యక్షులు గట్టప్ప, మాలమహానాడునాయకులు జెట్టి మల్లికార్జున, మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు అట్రాసిటీ నివారణ కొరకు కృషి చేసి, కాలనీలో ప్రజలు చెప్పే సమస్యలను కాలయాపన చేయకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టి, కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అధికారులను కోరారు. కాలనీలో చాలా ఇండ్లు చిన్నపాటి వర్షం కురిసిన తడుస్తున్నాయని కావున సంబంధిత అధికారులు వాటి స్థానంలో పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఈ కాలనీలో 50 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారికి స్మశాన వాటిక కు స్థలం కేటాయించాలని, కాలనీలో వాటర్ ట్యాంకు కు మరమ్మతులు గురై నీళ్లు లీకేజ్ అవుతున్నాయని, కాలనీలో తాగునీటి పైప్ లైన్ మధ్య మధ్యలో స్ట్రక్ అయిపోయి సరిగా నీళ్లు రావడం లేదని రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అదేవిధంగా కాలనీకి కమ్యూనిటీ హాల్, గుడి నిర్మాణానికి స్థలం స్థలము మా కాలనీ ఆధీనంలో ఉన్నది దానికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని అధికారులను కోరారు. అనంతరం కాలనీ వాసులు పలు సమస్యల పైన అధికారులకు వినతి పత్రాలను సమర్పించడం జరిగింది. సమావేశం ముగిసిన తర్వాత అధికార బృందంతో కలిసి కమిటీ సభ్యులు వర్షం కారణంగా కారుతున్న ఇండ్లను పరిశీలించడంజరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, హౌసింగ్ ఇంచార్జ్ డీఈ రమణ, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, ఏపీవో అశోక్,ఏవోరమాదేవి,వెలుగు సిసి మాసయ్య, వెటర్నరీ డాక్టర్ వెంకట రమణారెడ్డి, వీఆర్వో కదిరప్పమేళ్లచెరువు గ్రామ నాయకులు రాజగోపాల్‌నాయుడు,సుభద్రమ్మ, తిమ్మానాయుడు, రాజన్న, తిరుపతి నాయుడు, వెంకటసుబ్బయ్య నాయుడు, నాయకులు మాల మహానాడు నాయకులు నగిరిమడుగు సుభాష్, ఎమ్మార్పీఎస్ పీలేరు మండలం ఇంచార్జ్ చరణ్ కుమార్, కె.వి పల్లి మండలం ఇన్చార్జిరాము,ఎమ్మార్పీఎస్‌సీనియర్ నాయకులుమహేష్, రమణ, నాగరాజ శ్రీరాములు, భాస్కర, అన్నవరం పలు ప్రభుత్వ శాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం సూపర్ బడ్జెట్ ప్రవేశపెట్టిన

# ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా



**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ హామీల కోసం సూపర్ బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర భాష పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమం సంతోషం కోసమే నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తూచా తప్పకుండా మాట తప్పకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని తల్లికి వందనం పథకం కింద ఇంటిలో చదువుకునే పిల్లలందరికీ ఏటా 15 వేల రూపాయలు ఇచ్చేందుకు దానికి బడ్జెట్లో 9407 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు అలాగే చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా కింద 12 రకాల పెన్షన్లు అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కుతుందని తెలిపారు. పెన్షన్ల కోసం బడ్జెట్లో 27,518 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు ఇంట్లో మహిళలు కట్టెల పొయ్యిల్లో వంటలు చేసుకుని తద్వారా రోగాల బారిన పడకుండా వారు ఆరోగ్యంగా ఉండాలని గొప్ప మనసుతో ఆలోచించి మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దీపం పథకం కింద ఏటా మూడు సిలిండర్లు కేటాయిస్తూ ఇప్పటికే రాష్ట్రంలో ఒక సిలిండర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీపం పథకం కింద 2061 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని చెప్పారు. అలాగే గత ప్రభుత్వంలో ఆదరణ పథకానికి తూట్లుపొడిచారని తెలిపారు చంద్రబాబు నాయుడు ఎంతో గొప్ప ఆలోచనతో కులవృత్తులకు వారికి పనిముట్లు ఇవ్వాలని ఎంతోమంది పనిముట్లు లేక పని చేతిలో ఉన్నా కూడా చేసుకోలేక బాధపడుతున్నారని వారి కొరకు ఆదరణ పథకం కింద బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారని ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రైతుల సుఖంగా ఉండాలని చంద్రబాబు నాయుడు ఆలోచించి అన్నదాత సుఖీభవ కింద 6300 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని తెలిపారు అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకానికి 346 కోట్లు మరియు మత్స్యకార భరోసా కు 420 కోట్లు స్వచ్ఛ ఆంధ్ర కోసం 820 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు ఇలాంటిసూపర్ బడ్జెట్ను గత ప్రభుత్వంలో ఎప్పుడు ప్రవేశపెట్టలేదన్నారుబీసీలగురించి ఏ రోజు కూడా గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచించి పనిచేయలేదు అన్నారు ఇప్పటికైనా వైసిపి నాయకులు అభివృద్ధికి సహకరించాలని తూతు మంత్రాల మాటలు మానుకోవాలనిహితవుపలికారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని ఎక్కడ కూడా ఎవరిపై దాడులు గాని అక్రమ కేసులు గాని బనాయించడం లేదని తెలిపారు అదే చంద్రబాబు నాయుడు యొక్క జన రంజక పరిపాలన అని చెప్పారు ఇంతటి సూపర్ బడ్జెట్ అందించినందుకు రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కున మురళి సంతోష్ నాగరాజా రోఫా హైదర్ రఫీ అమీర్ భాష షరీఫ్ హబీబ్ రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయ సముదాయంలో కనిపించని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దినస్ కార్యక్రమం





**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దినస్ కార్యక్రమం ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ప్రజలకు పరిసరాల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ఉంటే కొంతమంది చిట్వేలు అధికారులకు ఆ కార్యక్రమాన్ని నామ మాత్రంగా నిర్వహిస్తున్నారు రాష్ట్ర సచివాలయాన్ని తలపించే విధంగా అన్ని రకాల కార్యాలయాలు చిట్వేలి మండలంలో ఒకే చోట ఉండడం చాలా మంచి పరిణామమే అయినప్పటికీ ఆదర్శంగా ఉండవలసిన అధికారులు కార్యక్రమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపకపోతే ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆరోపిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు కచ్చితంగా పాటించాలి కానీ చిట్వేలి లో ఆ పరిస్థితి కనబడడం లేదని ప్రజలు ఆరోపణ మండల ఎంపీడీవో కార్యాలయానికి పరిసరాలలో దగ్గరలో అపరిశుభ్రత ఉన్నప్పటికీ కూడా కార్యాలయ అధికారులు కానీ ఎంపీడీవో కానీ పరిశుభ్రత పైన చొరవ చూపలేదని నిత్యం ఆ ప్రాంతం నుంచి వారు వెళుతుంటారని ప్రజల ఆరోపిస్తున్నారు అలాగే గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించుటలో ముందంజలో ఉండే డిఆర్డిఏ వాళ్లు కూడా తమ కార్యాలయం ముందు బాగాన పూర్తిగా చెత్తాచెదారం ఉన్నప్పటికీ కూడా పట్టించుకోకపోవడం మంచి పరిణామం కాదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వేల రూపాయల ఖర్చుపెట్టి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తే ఆ గుంతలను చెత్త కుండి లుగావాడడం డి ఆర్ డిఏ అధికారులకు అలవాటుగా మారి పోయింది ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోవడం నిజంగా ఆ కార్యాలయ అధికారులపై మండల స్థాయిలో తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయి తక్షణమే మండల ఉన్నత అధికారులు జోక్యం చేసుకొనిఇంకుడుగుంతలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు తమ కార్యాలయ పరిసరాలు ప్రాముఖ్యత ఇవ్వాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## శాన్విలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు




**రాజంపేట మేజర్‌న్యూస్:** బోయనపల్లి లోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ నందు నేడు నేషనల్ సైన్స్ డే సంధర్భంగా సైన్స్ ప్రాజెక్ట్స్ ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. మొదటగా భౌతిక శాస్త్రవేత్త అయిన సి.వి. రామన్ ని స్మరించుకొని నేషనల్ సైన్స్ డే వేడుకలు ప్రారంభించారు. చైర్మన్ శ్రీ కొండూరు శరత్ కుమార్ రాజు రిబ్బన్ కటింగ్ చేసి ప్రధర్శన ను ఆరంభించారు. పిల్లలకి సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలు ప్రదర్శించిన ప్రాజెక్ట్ లను చూసి ఆనందం వ్యక్తం చేసి వారు ఉన్నతమైన స్థానానికి అధిరోహించాలని ఆకాంక్షించారు. దేశ భావిష్యత్ మీ చేతుల్లో ఉంది దానిని మీరు సద్వినియోగం చెసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు, సి. ఇ. ఓ శ్రీ శంకర్ రాజు , మానేజింగ్ డైరెక్టర్ కొండూరు భరత్ కుమార్ రాజు, న్యాయవాదులు యన్. రెడ్డయ్య మరియు కె.యం.ఎల్. నరసింహులు, ప్రిన్సిపల్ విజయ నిర్మలా , వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో దారి సమస్యకు పరిష్కారం

- మండిపల్లి సోదరులు సహాయంతో గ్రామంలో మౌలిక సదుపాయాలు కోసం కృషి చేస్తా - అన్నమయ్య జిల్లా బీజేపీ నాయకులు రేపణ శివప్రసాద్



**సంబేపల్లి , మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలం నారాయణరెడ్డి గారి పల్లి గ్రామం కొండవాండ్లపల్లి బీసీ కాలనీలో గత 40 సంవత్సరాలు నుండి రోడ్డు ఆక్రమణలో ఉండగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో మరియు వారి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సహకారంతో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ ఆక్రమణ రోడ్డును బీసీ కాలనీకి వచ్చే విధంగా సంబధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారము చేయడం జరిగింది, ముందు ప్రభుత్వాలకు ఎన్నో సార్లు మొర పెట్టుకున్న ఎవరు స్పందించిన పాపాన పోలేదు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి త్వరిత గతిన సమస్య తీర్చడం కొండావాండ్ల పల్లే ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అలాగే వారికి కృతజ్ఞతలు తెలియజేశారు వారి వెంట ఎప్పటికీ తోడుగా ఉంటామని, వారు చేసిన మేలును ఎప్పటికీ మర్చిపోమని మన స్ఫూర్తిగా ధన్యవాదాలు గ్రామ ప్రజలు తెలియజేశారు.. మండిపల్లి సోదరులు సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయాల కొసం అభివృద్ధికి కృషి చేస్తాను అని బీజేపీ జిల్లా నాయకులు రెపన శివప్రసాద్‌అన్నారు ఇప్పటికే గ్రామంలో త్రాగునీరు సమస్య తీర్చడం కోసం బోర్లను వేయడం జరిగిందని దాదాపుగా 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణం చేపడుతున్నాం అని మంత్రి చొరవతో గ్రామాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తాం అన్నారు అలాగే ఇప్పుటికే స్మశాన వాటిక కోసం అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు త్వరలోనే స్మశానవాటికసమస్య కూడా తీరుతుందని అన్నారు

## పాత్రికేయునిపై పురావస్తు శాఖ గుత్తేదారుడు దుర్భాషలతో వీరవిహారం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం సాక్షి పాత్రికేయునుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకట కృష్ణ పై పురావస్తు శాఖ నియమించిన గుత్తేదారుడు కృష్ణమూర్తి శుక్రవారం కోదండ రామాలయంలో దురుసుగా ప్రవర్తిస్తూ బయటికి పొమ్మని దాష్టకం చేయడం జరిగింది. పాత్రికేయుడు తెలిపిన వివరాల్లోకి వెళ్తే శ్రీ కోదండ రామాలయంలో జీర్ణోద్ధారణ పనులు జరుగుతూ ఉండగా తమ పత్రికల్లో ప్రచురించేందుకు ఫోటోల సేకరణ నిమిత్తం రామాలయంలోకి వెళ్లి ఫోటోలు తీస్తున్న నేపథ్యంలో అభివృద్ధి పనుల నిమిత్తం పురావస్తు శాఖ నియమించిన గుత్తేదారుడు కృష్ణమూర్తి దురుసుగా ప్రవర్తించి ఇక్కడ నువ్వు ఫోటోలు తీసేందుకు ఎవరు పర్మిషన్ ఇచ్చారు. ఏ పేపర్ అయితే నాకేంటి ఫోటోలు తీయకూడదు అంటూ భుజం పట్టి తోస్తూ దుర్భాషలాడుతూ ఆలయ రంగమంటపం నుంచి గెంటి వేయడం జరిగింది. ఈసన్నివేశంజరిగిన సాక్షి పాత్రికే యుడు వెంకట కృష్ణ అవమానంతో బయటికి రావడం జరిగింది. జరిగిన సన్నివేశాలను బట్టి ఒంటిమిట్టపాత్రికేయులుఅందరూకలిసి బాధితుని తో శుక్రవారం సాయంత్రం గుత్తేదారుడు కృష్ణ మూర్తిపై ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ కు ఫిర్యాదు చేసిఫిర్యాదుపత్రంఇవ్వడం జరిగింది. పాత్రికేయుని వివరణ, ఫిర్యాదు పత్రాన్ని బట్టి సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ కేసు నమోదు చేయడం జరిగింది.

## పిల్లలు శాస్త్రీయ దృక్పదం అలవర్చు కోవాలి

ఆదిస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సుజాత



**కలికిరి మేజర్‌న్యూస్ :** పిల్లలు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఇండియన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సుజాత సూచించారు. కలికిరి ఇండియన్ పబ్లిక్ హై స్కూల్ నందు జాతీయ సైన్సు దినోత్సవాన్నిఘనంగా కరస్పాండెంట్ సుజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు వివిధ శాస్త్రీయ నమూనాలు,ప్రాజెక్టుల కు సంబంధించిన శాస్త్రీయ, అంశాలనుప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, భూ సారాభివృద్ధి, గ్రీన్ హౌస్,పరిశుభ్ర తాగునీరు, వివధ ఆహారపంటల పరిరక్షణ, చీడపీడలపరి రక్షణకు సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆది నారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పిల్లలు ప్రదర్శించిన నమూనాలు ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టు కొన్నాయి.

## చదువుతో పాటు పరిశోధనలపై దృష్టి పెట్టాలి



**లక్కిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్ :** చదువు ఎంత ముఖ్యమో పరిశోధనలు చేయాలనే జిజ్ఞాస అంతే ముఖ్యమని, శాస్త్రీయ ఫలాలు ప్రతి సామాన్యుడికి అందాలని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ దాక్షాయిని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గ్లోబల్ పబ్లిక్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ దాక్షాయిని మాట్లాడుతూ విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించి భారతీయ యువ శాస్త్రవేత్తలుగా ఎదుగేందుకు తోడ్పాటును అందించాలన్నారు. రాబోయే తరం మరిన్ని ఆవిష్కరణలకు సంసిద్ధం కావాలంటే విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల, భౌతికనియమాలపట్లఆసక్తికలిగి ఉండాలన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ప్రజలకు సైన్స్ ప్రాముఖ్యత, సాంకేతికత వినియోగం, దానిఉపయోగాలుగురించిఅవగాహనకల్పించడం ప్రధాన లక్ష్యంగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ప్రసన్న వెంకటేశ్వర స్వామి భూదేవి శ్రీదేవి కళ్యాణం



**సుండుపల్లి మేజర్ న్యూస్:** మారుమూల గిరిజన గ్రామమైన ఆరోగ్యపురంఎన్ జే ఆర్ కాలనీలో వెలసి ఉన్న ప్రసన్న వెంకటేశ్వర స్వామిఆలయఏడవ వార్షికోత్సవం సందర్భంగా నేడు ప్రసన్న వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి కళ్యాణం అన్న సంతర్పణ నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు అమ్రూ నాయక్ తెలిపారు. నేటి ఉదయం 6 గంటలకు గణపతి పూజ స్వామి వారి అర్చన పూజ కలశపూజ మహా మంగళహారతి ఒంటిమిట్ట స్వాములచే అభిషేకం అలంకరణ జరుగుతుందని అనంతరం మండెం భాగ్యలక్ష్మి సుధాకర్ మరియు కోటేశ్వరి రామచంద్ర కోన గ్రామం కలకడ మండలం వారిచే వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని మధ్యాహ్నం ముడుంపాడు పంచాయతీ కుర వపల్లి కు చెందినతంగళ్ళశ్రీదేవిరమణకుటుంబసభ్యులచే అన్న సం తర్పణ కార్యక్రమం ఉంటుందనిఅనంతరం ధర్మరథంలో స్వామి అమ్మవార్ల ఊరే గింపు కురవపల్లి నుండిగోపాలకృష్ణపురంవరకువిద్యుత్‌దీపాలంకరణలతోమంగళ వాయిద్యాలతోఅంగరంగవైభవంగాఉంటుందని రాత్రికి భజన కార్యక్రమాలు ఉంటాయని కావున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆయన కోరారు

## సిసి రోడ్లు త్వరగతిన పూర్తి చేయాలి



**కలికిరి మేజర్‌న్యూస్ :**కలికిరి మండలంలోని సత్య పురం కాలనీలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను ఎంపీడీవో భానుమర్తి రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎన్నికల ముందుసత్యపురం కాలనీవాసులకు ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ నిధులతో కాలనీలో సీసీ రోడ్ల పనులను ప్రారంభించినట్లుఆయనతెలిపారు. ఎంపీడీవో,రాజు వారి పల్లి వెంకటరెడ్డి, సనావుల్లా అఫ్రోజ్ భాష ఆబిద్ హుస్సేన్ సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ, వెంకటేశ్వరరావు కి ఘనంగా సన్మానం



జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన కోర్ట్ లైజన్ ఆఫీసర్, ఏఎస్ఐ పోలు వెంకటేశ్వరరావు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు , పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ, పోలు వెంకటేశ్వరరావు , శాలువ, పులమాల వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలు వెంకటేశ్వరరావు సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని, నేటి వరకూ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించారని, ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ సుమారు 38 సంవత్సరాలు వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని ఎస్పీ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు. తన ఛాంబర్ లోకి ఏఎస్ఐ గారిని పిలిపించుకొని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 1987 వ సంవత్సరంలో కడప జిల్లాలో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికైన పోలు వెంకటేశ్వరరావు , ఏడాది పాటు విశాఖపట్నంలో విధులు నిర్వహించారు. అనంతరం కన్వర్షన్ లో బాగంగా సివిల్ కానిస్టేబుల్‌గా బదిలీ అయ్యారు. ఉమ్మడి కడప జిల్లాలో మన్నూరు పులివెందుల, సింహాద్రిపురం, కడప పోలీస్ కంట్రోల్ రూం స్టేషన్లలో విధులు నిర్వహించారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా నుండి కడప నగరంలో కోర్టు లైజన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ నేడు ఏఎస్ఐ గా పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో ఏఓ. బి.క్రిష్ణుడు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్, యం. తులసీరాం, ఆర్ఐ యం. పెద్దయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ పి. రాజా రమేష్, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ టి.మధు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## పద్మావతి పాఠశాలలో ఘనంగా సైన్స్ డే సంబరాలు



**చిట్వేలు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం అత్యున్నత విద్యా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులకు సౌకర్యాలతో కూడిన భవన నిర్మాణం నైతిక విలువలను నిజాయితీని క్రమశిక్షణను విద్యార్థులకు అనునిత్యం గమనిస్తూ నేర్పిస్తూ మండలంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత మండలంలోని అగ్రస్థానంలో కొనసాగిన పాఠశాల లో ఘనంగా సైన్స్ డే సంబరాలు జరిగాయి పాఠశాల సంబరాలకు ముఖ్య అతిథి పాఠశాల డైరెక్టర్ లతా లావణ్య మాట్లాడుతూ గొప్ప గొప్ప వ్యక్తుల పుట్టినరోజులు కానీ దేశభక్తిని పెంపొందించే స్వతంత్ర దినోత్సవం రిపబ్లిక్ డే సంబరాలు పండగల ప్రాముఖ్యత విద్యార్థికి విద్యతోపాటు పరిపూర్ణమైన ఒక భావి భారత పౌరుడుగా తయారు చేయాలని సంకల్పం మా పాఠశాల అధ్యాపకులలో ఉంది దాన్ని అనుసరిస్తున్నాము నేడు భారత విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఫిబ్రవరి 28వ తేదీన రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకట రామన్‌తనపరిశోధనఫలితాన్ని ధ్రువీకరించిన రోజుని ఆ రోజున నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది భారత గడ్డపైన చదువుకొని తలమానికమైన ప్రదేశంలో జరిపి భారత శక్తి సమర్థాలను ప్రపంచానికి చాటిన మేధావి వెంకట రామన్ అని ఆమె కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

– హాజరైన కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ నేది సైన్స్ అప్లికేషన్ అని,విద్యార్థులు అప్లికేషన్స్ పై దృష్టి పెట్టాలని,కొత్త ఆవిష్కరణలు చేయాలని విజ్ఞానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని చెప్పారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ కే.సతీష్ బాబు మాట్లాడుతూ మొబైల్ ఫోనులో నుండి అంతరిక్ష పరిశోధన వరకు అంతా శాస్త్రవేత్తలు కృషి ఫలితమేనని, కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగశాలలో నిత్యజీవిత సమస్యలు పరిష్కరించడంలో శాస్త్రాన్ని ఉపయోగించుకోవా లన్నారు. హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగ అధిపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రం అనేది కేవలం ఒక విషయంగా కాకుండా ఇది ఒక ఆలోచన విధంగా మారాలని,డాక్టర్ సి.వి.రామన్ నీ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల న్నారు.విద్యార్థులు శాస్త్రంలో ముద్ర వేయాలంటే ప్రశ్నించడం, అన్వేషించడం, పరీక్షించడం వంటివి చేయాలని చెప్పారు.అనంతరం విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్ మరియు సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి చేతుల మీదుగా బెస్ట్ పోస్టర్ మరియు బెస్ట్ సైన్స్ ఎగ్జిబిషన్ కి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ డే కోఆర్డినేటర్లు డాక్టర్ కే.శ్రీలలిత,వై.అరుణ్ కుమార్ రెడ్డి,వివిధ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం




**రాయచోటి రూరల్ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగపు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ఆవిష్కరణసందర్భంగాప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని వివరిస్తూ పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి సాధ్యమవుతుందని, కావున ప్రతి ఒక్కరూ విద్యార్థి దశనుండే పరిశోధనల వైపు అడుగులు వేసి నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు ఆధునిక టెక్నాలజీతో ఆవిష్కరించిన నూతన నమూనాలను మరియు వాటి పనితీరును తెలుసుకొని విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోండి

– ఎమ్మెల్యే,డి.ఎస్.పిలకు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటి వినతి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా,సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,మదనపల్లె సబ్ డివిజనల్ పోలీస్ అధికారి దర్బార్ కొండయ్య నాయుడుకు జామియా మసీదు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ నాయబ్ సికిందర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో విన్నవించారు. శుక్రవారం మధ్యాహ్న ప్రార్థనల అనంతరం ముస్లింలు భారీ సంఖ్యలో స్థానిక బెంగళూరు బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్థానిక కదిరి రోడ్డులో మసీదుల నిర్వహణ కోసం హజరత్ టిప్పు సుల్తాన్ ఇచ్చిన మసీదు మాన్యాలను కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి కాజేయుటకు ప్రయత్నిస్తున్నారని వారిని కఠినంగా శిక్షించి అరెస్టు చేయాలని కోరారు. ఈ వక్ఫ్ ఆస్తులపై జామియా మసీదుకు తప్ప ఇతరులకు ఎలాంటి సంబంధం లేదని 2004లో మదనపల్లిలోని సీరియల్ సివిల్ జడ్జ్ 33/94లో తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఇటీవల కొందరు వక్ఫ్ ఆస్తులలో అక్రమంగా ప్రవేశించి మసీదులపట్ల,ముస్లిం జమాత్ పట్ల రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడడం జరి గిందన్నారు.వారిపై ఇప్పటికే పోలీస్ కేసులు నమోదయ్యాయని వారు చెప్పారు. ఇదే విషయమై మూడు రోజుల క్రితం జామియా మసీదు పరిరక్షణ కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి మసీదు భూములలో అక్రమంగా ప్రవేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాషా మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ఆస్తులపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించి కాపా డు టకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి,జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్ళి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరి నట్లు వారు తెలిపారు. శాంతియుతంగా మెలగాలని తద్వారా శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో జామియా మసీదు పరిరక్షణ కమిటీ సభ్యులు,మసీదు పెద్దలు హాజీ గౌస్ మొహియొద్దీన్, అబూబకర్, అక్బర్ బాషా,సాజిద్ అలీ ఖాన్ సర్దార్ ఖాన్, గౌస్,సికిందర్ భాషా,పెద్ద సంఖ్యల ముస్లిం సోదరులు పాల్గొన్నారు..

## విందులో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరబల్లి మండలం మట్లి గ్రామం బత్తినవాండ్లపల్లెలో మానస హోటల్ యజమాని బత్తిన శ్రీనివాసులురెడ్డి నూతన గృహప్రవేశం బోనాల సందర్భంగా ఇచ్చిన విందుకు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,టీటీడీ పాల కమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు వచ్చిన సందర్భంగా ఘజమాలతో ఘన స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానం చేశారు, ఈసందర్భంగా ప్రసాద్ బాబు నూతన గృహప్రవేశం శుభాకాంక్షలు తెలియజేసి విందులో పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకో




జడ్పీటీసీ రత్నమ్మ,మాజీ జడ్పీటీసీ రాజ్యశ్వరమ్మ వైస్సార్సీపీ దళిత నాయకులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** వైస్సార్సీపీ కార్యాలయం నందు పత్రిక విల్లెకర్ల సమావేశం లో వారు మాట్లాడుతూ జడ్పీటీసీ రత్నమ్మ మాట్లాడుతూమాజీ శాసనసభ్యులు గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలువర్ణించినట్లు ఉందని నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా కోడూరు పట్టణంలో చిరు వ్యాపారస్థులకు అండగా తన సొంత నిధులు 30 లక్షల రూపాయలు గ్రామపంచాయతీ కట్టి, ఏడాదిపాటు ఎవరు రుసుము అనేది చెల్లించకుండా చేశారు, మీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల కాలంలో కోడూరు పట్టణంలో ఉన్న పలువురు తోపుడుబండ్లు వ్యాపారస్తులను పీడించి డబ్బులు వసూలు చేసి, మీకు లొంగని వారిపై, అక్రమ కేసులు బనాయించి వారి పొట్ట కొట్టింది మీరు కదా అని అన్నారు మీరు పెట్టిన ప్రెస్మీట్లో మీ పక్కన ఉన్న పగడాల వెంకటేష్ అనే వ్యక్తి తనకు స్వయానా తమ్ముడైన పగడాల మహేష్ భార్యకు మద్దతుగా మైసూరు వారి పల్లి ఊరు మొత్తం న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ను ఆశ్రయించగా ఆడబిడ్డ అని కుడా చూడకుండా మీరు వారికి న్యాయం చేయకుండా మీకున్న అధికార మదంతో పగడాల మహేష్ ను రక్షించింది మీ పార్టీకి సంబంధించిన నాయకుల మీరు కాదా, చెప్పుకుంటూ పోతే ఇంక ఈ తొమ్మిది నెలల కాలంలోనే మీరు ఎన్నో అక్రమాలకు చేశారని మీ పార్టీకి సంబంధించిన నాయకులే కొంతమంది బహిర్గంగా బయటపెడుతున్నారని, ముందు వాటికి సమాధానం చెప్పాలని అన్నారు మరియు సీఎం రిలీఫ్ ఫండ్లు, ఆసుపత్రిలో ఉన్న మరికొంత మీ పార్టీ వాళ్ళకి కుడా ఎంతో మందికి ఎల్ఓసిలు కూడా ఇప్పించారాని ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని ఆయన గురించి మాట్లాడే అర్హత మీకు లేదని జెడ్పిటిసి రత్నమ్మ అన్నారు.మాజీ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గంలో కొరముట్ల శ్రీనివాసులు గారు ఏం చేశారని చిన్న బిడ్డను అడిగిన చెప్తారని ఇవాళ మీరేదో అధికారంలోకి వచ్చారని నాలుగు కుర్చీలు ఏర్పడ్డాయని ఆ కుర్చీల మీద కూర్చొని నోటికి వచ్చినట్టు మాట్లాడటం సబబు కాదు అని పట్టణంలో అంబేద్కర్ విగ్రహం కట్టిస్తే శిలాఫలకాల పైన ఆయన పేరు తీసేసి మీ పేరు వేసుకోలేదా, గతంలో మండలంలో ఏ చిన్న యాక్సిడెంట్ అయిన తిరుపతి, రాజంపేట కడప కో తరలించే పరిస్థితి ఉన్న నేపథ్యంలో నూతన పరికరాలతో కోడూరు పట్టణంలో 50 పడకల ఆసుపత్రి, మరియు పోస్టుమార్టం కూడా ఇక్కడే జరిగేటట్లు నూతన ప్రభుత్వ ఆసుపత్రి కట్టిస్తే అక్కడ ఆ శిలాఫలకాలు కొట్టేసి మీ శిలాఫలకాలు వేసుకొని పబ్బం గడుపుతుంది మీరు కాదా అని ఆమె ప్రశ్నించారు.దామర్ల సిద్దయ్య మాట్లాడుతూ నిన్నటి రోజున జనసేన కి సంబదించిన వాళ్ళు కొంతమంది మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని గతంలో దివంగత నేత వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో 2008 లో రాపూర్ వద్ద బస్సు ప్రమాదం జరిగి 13 మంది కోడూరు వాసుల మృతిచెందగా 24గంటల్లోనే వారికీ ఎక్షగ్రెషియా ప్రకటించి బాధితులకు అందించామని, 2019లో వైయస్సార్సిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నీ సొంత గ్రామపంచాయతీ నాగవరంలో రైతు పంతగాని రామ్మోహన్ మృతిచెందగా తక్షణమే 9 లక్షల రూపాయలు చెక్కును కలెక్టర్ గారితో కలిసి బాధితులకు అందించామని, అలాగే ఏడాదిక్రిందిట రెడ్డిపల్లి చెరువు కట్ట వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో కోడూరు నియోజకవర్గానికి చెందిన ముగ్గురు చనిపోగా దహన సంస్కారాలు కూడా అయిపోకసరకే బాధితులు ఇండ్ల వద్దకు వెళ్లి పది లక్షల రూపాయలు మాజీ శాసనసభ్యులు వారు అందించారని, ఇది ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు, గత ఐదేళ్లలో నియోజకవర్గ ఎన్నో అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారని కోడూరు చిట్వేలు డబుల్ రోడ్డు కూడా కోరుముట్ల శ్రీనివాసులు హయాంలో పనులు ప్రారంభం అయ్యాయని ఇపుడు మీ కూటమి ప్రభుత్వం నాయకులు అక్కడికి వెళ్లి టెంకాయలు కొట్టి మీరేదో కొత్తగా ప్రారంభించినట్లు చేయడం లేదా ఇలా మా హయాంలో జరిగిన పనులకు మీరు వెళ్లి మల్ల కొత్తగా టెంకాయలు కొట్టి ఫోటోలకు పోజులు ఇవ్వడం ఇప్పటికైనా నియోజకవర్గానికి ఉపయోగ పాడే పనులు చేయూలని నిద్ర లేచినపటినుండి పడుకునే అంతవరకు మా మాజీ శాసనసభ్యులు వారి జపం చేయందే మీకు నిద్ర పట్టడం లేదా అని ఆయన అన్నారు. మా మాజీ శాసనసభ్యులు వారు గడచిన కాలంలో ఎర్రచందనం చేసి సంపాదించారని మీరు సంబోధించడం మంచి పద్ధతి కాదు అని మీకు చేతనైతే దమ్ముంటే ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా విచారణ చేసుకోవచ్చు కదా అనవసరమైన ఆరోపణలు చేసి ఇలా క్యారెక్టర్ అసెస్మెంట్ పాల్పడితే భవిష్యత్తులో భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని కొరముట్ల శ్రీనివాసులు గురించి మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడాలని దామర్ల సిద్దయ్య అన్నారు. డీవీ రమణ మాట్లాడుతూఅయ్యా కూటమి ప్రభుత్వ నాయకులారా జనసేన పార్టీ నాయకుల్లారా మరి ముఖ్యంగా తాతంశెట్టి నాగేంద్ర మీరు మా మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు గురించి మాట్లాడడం మంచి పద్ధతి కాదు గత నాలుగు రోజుల క్రిందట శివరాత్రి ముందు ఈ ఐదు సంవత్సరాలు పది సంవత్సరాల నుండి కాదు అని గడిచిన 100 సంవత్సరాలుగా తలకోనకు శివరాత్రి పూట కోడూరు చుట్టుపక్కన పల్లెల ఎంతోమంది నడుచుకుంటూ తలకోనకు వెళ్తారు అందులో భాగంగానే ఉర్లగడ్డ పోడు అరుంధతి వాడ కన్నెగుంట ఎస్.టి కాలనీకు చెందిన కొంతమంది తలకోనకు వెళ్లే మార్గంలో ఫారెస్ట్ అధికారులు దారి మూసివేయడంతో వీరు దారి తప్పిపోయి ఏనుగులు దాడిలో పలువురు మృతిచెందగా పలువురు గాయపడగ వారిని పరామర్శించడానికి ఆ మరుసటి రోజు వారి స్వగృహానికి వెళ్లిన మాజీ శాసనసభ్యులు గారికి ఏనుగుల దాడిలో మృతి చెందిన కుటుంబాలు వారు స్వయంగా చెప్పిన మాటలు మా ఇండ్లలో కుటుంబ సభ్యులను పోగొట్టుకొని మేము ముందుగానే బాధల్లో ఉంటే మరల ఎర్రచందనం ముద్దాయిలు ఎర్రచందనం కోసం అడవికి వెళ్లారు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు అలా మాట్లాడడం ఇంకా బాధగా ఉంది సార్ వారే స్వయంగా ఆయనకు చెప్పారని అనంతరం అక్కడి నుండి మాజీ శాసనసభ్యులు వారు పత్రికా విలేకరులతో మాట్లాడడం జరిగిందని అన్నారు ఎస్సీ ఎస్టీలకు మాజీ శాసనసభ్యులు వారు ఏం చేశారని మీరు అంటున్నారు ఎస్సీ ఎస్టీల గురించి మాట్లాడేదానికి మీ జనసేన పార్టీలో ఎస్సీ ఎస్టీకి సంబంధించిన నాయకులే లేరా వారి గురించి మీరే మాట్లాడాలా కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేది తాతంశెట్టి నాగేంద్ర అని, దానికి నిదర్శనం అయ్యవారిపల్లి హరిజనవాడకు చెందిన ఓ దళిత వ్యక్తికి ఇంకొక వ్యక్తికి రచ్చ పెట్టి ఏమి తెలియనట్టు ఉండడం నీకు సభబెనా తాతంశెట్టి నాగేంద్ర, దళితులను అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలకు తెర లేపుతున్న తాతంశెట్టి నాగేంద్ర మీ ప్రభుత్వం పైన ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు చిరాకుతో ఉన్నారని త్వరలోనే రోడ్లపైకి ఈడ్చుకుంటూ వచ్చి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని డివి రమణ అన్నారు. అందరూ మాట్లాడుతూ అయ్యా తాతంశెట్టి నాగేంద్ర మీరేంటో మీ నీచ బుద్ధి,మహిళల పట్ల మీకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని రాత్రి ఏం మాట్లాడామో పొద్దునకు గుర్తుండదు అలాంటి మధ్యపాన ప్రియుడివి నువ్వు ఎస్సీ ఎస్టీల గురించి మా కొరముట్ల శ్రీనివాసులు గురించి అనవసరమైన ఆరోపణలు చేసి గతంలో ఎలాంటి శిక్ష అనుభవించావో మర్చిపోయావా నాగేంద్ర గతాన్ని గుర్తుచేసుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీటీసీ లతా, ప్రమీల, గౌసియా,మత్తయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అసలైన పసుపు సైనికుడు,వాల్మీకి ముద్దుబిడ్డ పూలకుంట్ల హరిబాబు

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కితాబు





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అసలు సిసలైన పసుపు సైనికుడు పూకుంట్ల హరిబాబు అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం పూలకుంట్ల హరిబాబు పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు సమక్షంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కట్ చేసి శాలువాతో సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అలుపెరు గని కృషి చేస్తూ,పార్టీ కార్యక్రమాల్లో చురు కుగా పాల్గొనడం హరి నైజమన్నారు. అదేవిధంగా వాల్మీకుల హక్కుల సాధన కోసం ఆయన నిర్విరామ కృషి చేస్తున్నార న్నారు.ఎలప్పుడు పిలిచిన పలికే మనస్తత్వం, అందరినీ కలుపుకొనిపోయే హరి సొంతమన్నారు.నిరంతరం తన వెంట నడిచే నమ్మకస్తుల్లో ఒకడిగా హరి స్థానం పదిలం చేసుకున్నారన్నారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో భవిష్యత్తులో హరి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో రాటకొండ గుర్రప్ప నాయుడు,షంషీర్,రాగినేని రఘుపతి నాయుడు,నాగూర్ వలి,జంగాల వెంకటరమణ,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,మేకల విజయ్ మోహన్,ఆర్.ఆర్,వీధి బాబా, ఇంతియాజ్,వేల్పుల వెంకటేష్,మేస్త్రి శ్రీనివాసులు,పెద్దసంఖ్యలో వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి లక్ష రూపాయల విలువ చేసే వెండి వస్తువుల వితరణ



**లక్కీరెడ్డిపల్లి మేజర్న్యూస్ :** లక్కిరెడ్డి పల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలసిన అనంతరం అనంతపురం గంగమ్మ తల్లికి లక్ష రూపాయలు విలువ చేసే వెండి కిరీటం, శులం, హస్తము, వస్తువులను చక్రాయపేట మండలం దేవర గుట్టపల్లి మాజీ సర్పంచ్ సానే సుబ్బ రామయ్య ఆయన కుమారులు సానే సురేంద్ర , సానే రాజశేఖర్,సానే రాహుల్ వితరణ చేసారు. దేవరగుట్టపల్లి చెందిన గంగమ్మ భక్తుడు సానే సుబ్బారామయ్య ఈఓ కే శ్రీనివాసులు కు లక్ష విలువ చేసే వెండి వస్తువులు ఇచ్చినారు సానే సుబ్బారామయ్య కుటుంబనికి దేవాదాయ శాఖ నుండి అమ్మవారి పసుపు కుంకుమ ప్రసాదం ఇచ్చి శాలవా కప్పి సన్మానం చేసారు ఈ కార్యక్రమం లో ఆలయపూజారి చెల్లు గంగరాజు, దినేష్ ఆదిమూలపు రెడ్డి శేఖర్ గురుస్వామి వెంకటేష్, దశరథ రాయలు యనమల విశ్వనాథ్, కావాలి ఆంజనేయులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## సిపిఐ శతవసంతాల వేడుకలను జయప్రదం చేయండి

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోపు కృష్ణప్ప పిలుపు



**ములకలచెరువు,మేజర్న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వర్గ పోరాటాల సారధి భారత ప్రజల అశాక్రాంతి సిపిఐ శతవసంతాల వేడుకలు దినోత్సవాలను జయప్రదం చేయాలని శుక్రవారం ములకలచెరువు మండల కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో శతవసంతాల వేడుకల కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోపు కృష్ణప్ప సిపిఐ కార్యక్రమంలో మొలకలచెరువు మండల కార్యదర్శిలు మాట్లాడుతూ ఈ దేశంలో కార్మికుల కోసం కర్షకుల కోసం వ్యవసాయ కూలీల కోసం సామాన్య పేద ప్రజల సమస్యల సాధనే ధ్యేయంగా రాజీలేని పోరాటాలు సాగిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతి ఉత్సవాలు మార్చి 9వ తేదీన తంబాలపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ శతజయంతి ఉత్సవాలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ కే.నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కే.రామ కృష్ణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపు కృష్ణప్ప ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య పాల్గొంటున్నారన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దున్నేవాడికే భూమి కావాలని బలిసిన జమీందారి వ్యతిరేక పోరాటాలు చేసి భూ సమస్యలు చట్టాన్ని తీసుకువచ్చింది సిపిఐ అన్నారు.ఈ దేశంలో ఉన్న అస మానతలను ప్రాలదొలడానికి సాగించిన పోరాటాలు మొదటి భాగాన ఉన్నదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గనాయకులుతంబయ్యశెట్టి,మల్లికార్జున, చంద్ర, ఉత్తన్న, సుబ్బన్న,రెడ్డప్ప,చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట సబ్ జైలుకు పోసాని

### - 2261 ఖైదీ నెంబర్ గా పోసాని కృష్ణ మురళి



**రాజంపేట రూరల్ ,మేజర్ న్యూస్:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై దారుణమైన రీతిలో వ్యాఖ్యలు చేసిన పోసన కృష్ణ మురళి నీ పోలీసులు 14 రోజులు రిమాండ్ కు రాజంపేట సబ్ జైలుకు తరలించారు. గత వైసిపి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో గత రెండు రోజుల క్రితం హైదరాబాదులో పోసాని కృష్ణ మురళిని పోలీసులు అరెస్టు చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అరెస్టు చేసిన పోసాని కృష్ణ మురళిని పోలీసులు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి సుదీర్ఘంగా విచారించారు . అనంతరం రాత్రి 9:30 గంటలకు రైల్వే కోడూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పోసానిని హాజరు పరచగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. దీంతో పోసాని 14 రోజులు రిమాండ్ కు రాజంపేట సబ్ జైలుకు తరలించారు. పోసాని కృష్ణ మురళి కి వైద్య పరీక్షల నిమిత్తం రాజంపేట సబ్ జైలులో వైద్యులు వికాస్ పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఆయన అధిక వేడి వల్ల విరోచనాల తో బాధపడుతున్నట్లు ఆయన స్నేహితులు సాల్మన్ రాజ్ విలేకరులకు వెల్లడించారు. సబ్ జైలులోని వైద్యులతో వైద్యం అందిస్తామని జైలు అధికారులు తెలిపినట్లు ఆయన తెలియజేశారు.



### రెడీమేడ్ బట్టల తయారీతో

# రోడ్డున పడ్డ దర్జీ పనివారు



**కేవి పల్లి మేజర్ న్యూస్:** దర్జీ పనిపై ఆధారపడిన అనేకమంది అరకొర ఆదాయంతోనే కుటుంబాలను పోషించుకుంటున్నారు. నేటి ఆధునిక యుగంలో టైలర్స్ పరిస్థితి అధ్వానంగా మారిందని టైలర్ రఫీ తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ. టైలర్స్ డే దినోత్సవం పురస్కరించుకుని పండుగలకు, పెళ్లిళ్లకు కూడా చేతినిండా పని దొరకని దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. 20ఏళ్ల క్రితం ప్రతి ఏడాది వచ్చే పండుగలు, పెళ్లిళ్ల సమయంలో మాత్రమే టైలర్స్కు చేతినిండా పని దొరికే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం పండుగలు, పెళ్లిళ్లకు కూడా చేతినిండా పని దొరకని దుస్థితి నెలకొంది. వంశపారంపర్యంగా చేతివృత్తులతో పాటు ఇతరులు కూడా టైలరింగ్ నేర్చుకుని దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ వ్యాపారుల మధ్య కూడా తీవ్రమైన పోటీ నెలకొంది. టైలరింగ్ వచ్చినవారు గ్రామాల నుంచి నగరాలకు చేరుకుని ఇక్కడ ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద షాపుల్లో కార్మికులుగా పనిచేస్తూ ఉపాధిని పొందుతున్నారు. అడుగడుగునా ఈ మోడ్రన్ ప్రపంచంలో రెడీమేడ్ దుస్తుల దుకాణాలు కూడా నేటి ఫ్యాషన్ ప్రపంచానికి అనుగుణంగా వెలిశాయి. రెడీమేడ్ దుస్తుల వ్యాపారంతో విలవిలలాడుతున్న టైలర్స్రోజురోజుకు రెడీమేడ్ దుస్తుల వ్యాపారం చేసే వారి సంఖ్య పెరుగుతుంది. నేటి యువత కూడా రెడీమేడ్ దుస్తులను ఎక్కువగా కొనడానికి ఇష్టపడుతున్నారు. చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు రెడీమేడ్ దుస్తుల వైపే మొగ్గు చూపుతున్నారు. రెడీమేడ్ రంగం విస్తృతంగా అభివృద్ధి చెందడంతో టైలర్ దుకాణాలకు వెళ్లి దుస్తులను కుట్టించుకునే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. రంగులతో పాటు ఆకట్టుకునే డిజైన్లతో కూడిన వస్త్రాలు లభించడంతో ధర ఎక్కువైనా రెడీమేడ్ దుస్తులు కొనుగోలు చేయడానికి ఇష్టపడుతూ ఉండటంతో టైలర్ దుకాణాలు వెలవెలబోతున్నాయి. ప్రభుత్వ తీరుపై పలు విమర్శలుదర్జీ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తూ వారి సంక్షేమ పరంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కూడా సత్వర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చేతి వృత్తులను ప్రోత్సహించే విధంగా దర్జీలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెడీమేడ్ దుస్తుల వల్ల టైలర్స్ దుకాణానికి వచ్చి దుస్తులు కుట్టించుకోని పరిస్థితి నెలకొన్న ప్రభుత్వం తమను పట్టించుకోకపోవటంతో పలువురు టైలర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం చేదోడు పథకం ద్వారా టైలర్ దుకాణం ఉన్న ప్రతి టైలర్కు సంవత్సరానికి రూ.పది వేలు అందించింది. కాని ఇప్పుడు ఉన్న ప్రభుత్వం తమకు ఎటువంటి సంక్షేమ పథకం అమలు చేయలేదని టైలర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టైలరింగ్ దుకాణాలకు 500 యూనిట్లు కరెంటు సబ్సిడీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దర్జీల కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలి. కరెంటు బిల్లులను కూడా చెల్లించలేని ఆర్థిక దుస్థితి మాది. 500 యూనిట్లు కరెంటు సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే దర్జీలకు బ్యాంకుల నుంచి రుణాలను అందించి ఉపాధి కల్పించాలి. లేబర్ యాక్ట్ ద్వారా వారికున్న సదుపాయాలు టైలర్స్ అందరికీ కలగజేయాలని చేతి వృత్తులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో పీలేరు టైలర్ యూనియన అందరూ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో షఫీ , మదీనా, కరీముల్లా, బోదేశా, రియాజ్ పాల్గొన్నారు.

# రహదారిలో ఆదమరిస్తే అంతే సంగతి ..!

**-రోడ్డు మొత్తం కాలువలోరికి ఒరిగిపోయిన దృశ్యం.**

**- సర్పంచ్ ఇంటికి కూత వేటు దూరంలోనే ఈ రహదారి.**

**- కొన్ని సంవత్సరాలుగా సమస్య ఉన్న పట్టించు కొన్న వారు లేరు.**

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ లోగల అరవపల్లి సహకార బ్యాంక్ నుండి గాంధీనగర్ కు వెళ్లే రహదారి మార్గము మొత్తం సైడు కాలువలోని ఒరిగిపోయింది. ఆ దారి గుండా వాహనాల్లో వెళ్లాలంటే ప్రమాదాల కు నిలయంగా మారింది. ఒక వాహనం వెళ్తే మరొక వాహనం ఎదురుగా వస్తే దారిలో రావాలంటేనే అత్యంత కఠినమైన పరిస్థితి ఈ ప్రాంతంలో నివసించే దళితుల సమస్యలు పంచాయతీ కార్యదర్శి కానీ, సర్పంచ్ కానీ పట్టడం లేదని వారు విమర్శిస్తున్నారు. ఎన్నిసార్లు పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి విన్న వించుకున్న ఫలితం శూన్యమని వారు అంటున్నారు. పంచాయతీ కార్యదర్శి కి సమస్యను తెలుపగా ఆయన ఇది నాకు సంబంధించినది కాదని సర్పంచ్ రోడ్ల విషయం చూసుకుంటారని చెప్పడంతో ప్రజలు అవాక్కు గురి అయ్యారు. ఎక్కడైనా కార్యదర్శులు సమస్యలను పరిష్కరించడం చూసాము కానీ రాజకీయ నాయకులు సమస్యలను పరిష్కరిస్తారని చెప్పడం ఈ కార్యదర్శి కే సాధ్యమని స్థానిక ప్రజలు అంటున్నారు. మేము పన్నులు చెల్లించడం లేదా ..? అందరికీ రోడ్లు మెరుగుగా వేసే ఈ పంచాయతీ వారు రోడ్డు పాడైపోయి వెళ్లడానికే సరైన దారి లేదని పదేపదే చెబుతున్నప్పటికీ మా సమస్యలు వారి చూడకపోవడం ఏమిటో మరి అర్థం కాని పరిస్థితి అని అక్కడి ప్రజలు అంటున్నారు. మాకు ఈ రోడ్డు వేసి సుమారు 20 సంవత్సరాలు అయిందని, వేసిన కొద్ది రోజులకి పక్కన కాలువలు తీయడంతో రోడ్డు పగిలి మొత్తం కోరుకుపోయిన పరిస్థితి జరిగిందని ఈ రహదారి గుండా ఎంతోమంది నాయకులు తమ వాహనాల్లో వెళుతూ ఉంటారు కానీ ఇక్కడున్న పరిస్థితిని ఏ ఒక్కరు చక్కబెట్టే పని చేయలేకపోవడం అంత దురదృష్టకరము అర్థం చేసుకోవచ్చు. దళితుల ఓట్లతో గెలిచిన నాయకులు దళితవాడ అభివృద్ధికి సహకరించకపోవడం ఎంతవరకు సమంజసం అని స్థానికంగా ఉన్న ప్రజలు ముక్కున వెళ్లేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆర్థికంగా రాజకీయంగా పలుకుబడి ఉన్న వారికి మాత్రమే ఈ పంచాయతీలో పనులు జరుగుతున్నాయి తప్ప సామాన్యమైన ప్రజలకు ఎక్కడ ఏ విధమైన పనులు జరగలేదు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వేచి చూడాలి ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి పర్యటించి పరిష్కరిస్తాడా లేక గాలికి వదిలేస్తారా.?



రోడ్డు మొత్తం కాలువలోనికి కూరుకుపోయిన దృశ్యం.

# పాత్రికేయులకి కేటాయించిన భూమిపై కన్నేసిన కబ్జాదారులు

**- బి.కొత్తకోట పట్టణంలో మితిమీరిన భూకబ్జాలు**

**- జాయింట్ కలెక్టరుకు ఫిర్యాదు చేసిన విలేకరులు**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలోని 239 సర్వేనెంబర్ గల డీకేటి భూమి ప్రభుత్వ పిఓపి రికార్డులో ఉన్న భూమిని తిరిగి వాళ్ళు క్రయ విక్రయాలు డికేటి భూమిని క్రయవిక్రయాలు చేయడం కూడా నిబంధనల ప్రకారం నేరమే. భూమిపై హక్కు ఉందంటూ కబ్జాదారులు రావడంతో అదే భూమిని జర్నలిస్టులు కాలనీగా ప్రభుత్వం కేటాయించిన పట్టాలతో విలేకరులు వెళ్లడంతో కబ్జాదారులు మాకు హక్కు ఉన్న భూమిలో మీకెలా ప్రభుత్వం పట్టాలిస్తుందంటూ ప్రశ్నించారు. న్యాయపరంగా జర్నలిస్టుల కాలనీ కేటాయించిన స్థలాన్ని కూడా కబ్జాదారులు వదిలిపెట్టకపోవడంతో ఈ కబ్జాదారులు సంబంధించి అన్ని ఆధారాలతో రాయచోటి కలెక్టర్ ఆఫీస్ నందు జాయింట్ కలెక్టరుకు అక్రమాలపై విలేకరులు ఫిర్యాదు చేయడంతో బి.కొత్తకోట మండల తాసిల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ కబ్జాకు గురైన 239 సర్వే నెంబర్లు క్రయవిక్రయాలు జరిపి హక్కు ఉందంటున్న వారిని పిలిపించి తహసీల్దార్ విచారణ చేపట్టారు. దీనిపై తహసిల్దారు పూర్తి విచారణ జరిపి జర్నలిస్టులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన చెన్న కేశవ స్వామి తిరుణాల మహోత్సవం

### -అమ్మవారికి బోనాలు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మడితాడు పంచాయతి ఉప్పరపల్లె కు పశ్చిమ దిశన వెలసిన శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి తిరుణాల అత్యంత వైభవంగా ముగిసింది మొక్కుబడులో భాగంగా అమ్మవారికి బోనాల కార్యక్రమం ప్రత్యేక పూజలు అభిషేకం లు నిర్వహించారు. చెన్న కేశవ స్వామి తిరుణాల ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం నుంచి ఆలయంలో భక్తులు పూజలలో పాల్గొన్నారు. ఉప్పర పల్లె, చెరువు కింద పల్లె,వాయల్పాటి వాండ్ల పల్లె ల ప్రజలు ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజు నుంచి రెండు రోజులు చెన్నకేశవ స్వామికి ప్రత్యేక తిరుణాల ఉత్సవాలు నిర్వహిస్తారు ఇందులో భాగంగా గురువారం స్వామి అమ్మవార్లకు అభిషేక పూజలు అర్చనలు చేయించి ప్రత్యేక అలంకరణలు చేశారు. ఉత్సవాలలో భాగంగా ఆయా గ్రామాల మహిళలు ఆలయానికి చేరుకుని కోనేరు వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కట్టెల పొయ్యిలపై సామూహికంగా ప్రసాదాలను వండి ఆలయం ముందు భాగాన వున్న అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. గురువారం రాత్రి మొక్కుబడుల్లో భాగంగా విద్యుత్ అలంకరణ చే చెక్కభజనలు సాంస్కృతి కార్యక్రమాలు చాందిని బండ్లు కట్టి ఆలయం చెట్టు ప్రదక్షిణలు నిర్వహించారు శుక్రవారం ఉదయం బోనాల కార్యక్రమం ఏర్పాటు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు మండలం నుండి కాక ఇతర మండలాల నుండి వివిధ గ్రామాల ప్రజలు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



# తల్లి ప్రేమను మరిపిస్తున్న అమరావతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

- నవజాత శిశువులకు డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ ద్వారా ఉచిత వైద్యసేవలు

- తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తూ పునర్జన్మ కల్పిస్తున్న డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ మౌనికలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి అమరావతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తల్లి ప్రేమను మరిపిస్తోంది. రాయచోటి, కొత్తపల్లి ప్రాంతానికి చెందిన అస్మా ఖానం 8వ నెలలోనే ఉమ్మ నీరు పోవడంతో రాయచోటి లోని అమరావతి హాస్పిటల్‌లో 22 వతేదినాడు చేర్చడంతో ఆపరేషన్ చేశారు. కాన్పును డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్యసేవ క్రింద ఉచితంగా చేశారు. తక్కువ బరువుతో పుట్టిన బిడ్డను చిన్నపిల్లల విభాగం వైద్యులు డాక్టర్ వాసుదేవ రెడ్డి, గైనకాలజిస్ట్ మౌనిక లు పరిశీలించి శిశువునుఎన్ఐ సీయూ (నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్)కు తరలించి వెంటిలేటర్ పైన పెట్టారు. నిరంతరం పర్యవేక్షించి కంటికి రెప్పలా వైద్యం అందిస్తున్నారు. రోజులు తిరిగేసరికి శిశువు బరువు 1.40 కిలో గ్రాముల నుంచి 1.50కిలోలకు చేరుకుంది. ఆ తల్లిదండ్రుల మోముపై నవ్వు విరిసింది.



ఇలా తక్కువ బరువుతో జన్మించిన శిశువులుకువెంటిలేటర్ సహాయంతో అమరావతి వైద్యులు పునర్జన్మ ప్రసాదిస్తున్నారు. గతంలో రాయచోటి నందు ఈ సౌకర్యం లేక తిరుపతి, బెంగళూరు కడప వెళ్ళ వలిసి వచ్చేదని ఇప్పుడు అమరావతి హాస్పిటల్ నందు అన్ని సౌకర్యములు కలవు. ఇటువంటి శిశువులను రోజులపాటు, నెలలపాటు ఎన్ఐసీయూలో పెట్టి సంరక్షించాలంటే ప్రయవేట్‌గా అయితే రూ. లక్షల్లో ఖర్చవుతుంది. పేదలు,సామాన్యులు, మధ్యతరగతి వారు ఇంత భరించలేరు. అలాంటివారికి డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ ద్వారా రాయచోటిలోనిఅమరావతిహాస్పిటల్ అండగానిలుస్తోంది. అమరావతి హాస్పిటల్‌లో జరిగే ప్రసవాల్లోపుట్టేవారితోపాటుఇతర ఆసుపత్రుల నుంచి శిశువులు తక్కువ బరువుతో పుట్టిన వారికి నాణ్యమైన వైద్యసేవలను ఇక్కడ అందిస్తున్నారు. నవజాత శిశువుల సాధారణ బరువు 2.5 కిలోల వరకు ఉండాలి. తక్కువ బరువుతో పుట్టినవారిలో ఊపిరితిత్తులు, ఇతర శరీర భాగాల ఎదుగుదల సరిగా ఉండటం లేదు. ఇలాంటి వారిని వార్మర్లు, ఇంక్యుబేటర్‌లలో పెట్టి జాగ్రత్తగా సంరక్షిస్తుండటంతో పాటు సాధారణ బరువుకు చేరుకునేవరకూ చికిత్సలందిస్తున్నారు.

# విశ్వం కళాశాలలో ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్స్ సెల్ ప్రారంభం

– ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి





**కురబలకోట,మేజర్ న్యూస్** : కురబలకోట మండలం,అంగళ్ళు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు విశ్వం ఇన్నోవేషన్ మరియు ఎంటర్ప్రినర్షిప్ హబ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అన్ని విభాగాల విద్యార్థుల చేతుల మీదుగా ఇన్నోవేషన్ హబ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమణా రెడ్డి డాక్టర్ కె. కృష్ణకిషోర్ (హౌస్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్) విశిష్ట అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్లబ్ ప్రారంభం ద్వారా విద్యార్థులు తమ ఆవిష్కరణలను మరియు వ్యాపార ఆలోచనలను ప్రదర్శించుకునే వేదికను పొందారు. ఈ క్లబ్ సీ.ఎస్.సి,ఈసిఈ,ఈఈఈ,సివిల్,మెకానికల్ విభాగాల విద్యార్థుల సమిష్టి కృషితో ఏర్పాటు చేయబడింది. ఇందులో భాగంగా లోగోను ఆవిష్కరించారు. తదనంతరం డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ ప్రదర్శించబడింది,ఇందులో క్లబ్ యొక్క దృష్టి,లక్ష్యాలు మరియు భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలు వివరించబడ్డాయి. ప్రధాన అతిథి డాక్టర్ కె. కృష్ణ కిషోర్ విద్యార్థులకు స్టార్టప్‌లు,ఇంటర్న్షిప్‌లు మరియు ఇన్క్యుబేటర్ అవకాశాలు గురించి వివరించి,హౌస్ ఆఫ్ కంపెనీస్ సంస్థ ద్వారా విద్యార్థులకు అందించే అవకాశాలను తెలియజేశారు. విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ మరియు ప్రిన్సిపల్ విద్యార్థులు ఇలాంటి వేదికలను ఉపయోగించుకుని ప్రాక్టికల్ నాలెడ్జిను అభివృద్ధి చేసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 500పైగా విద్యార్థులు పాల్గొని తమ ఆసక్తిని మరియు ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా అనంత అవకాశాలను పొందవచ్చును మరియు విద్యార్థులకు ఒక కొత్త మార్గాన్ని చూపిస్తూ,భవిష్యత్తులో యువ ఆవిష్కర్తలను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతుందని తెలియజేశారు.

# జాతరలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** నేడు రేపు న జరిగే అనంతపురం శ్రీ శ్రీ గంగమ్మ జాతరలో బెల్టు షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డి పల్లి సీఐ వెంకట కొండారెడ్డి హెచ్చరించారు. ఎస్ఐ రవీంద్రబాబుతో కలిసి జాతర ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అమ్మవారికి చాందినీ బండ్ల మొక్కుబడి ఉన్నవారు నిబంధనలు మేరకు ఎత్తు తగ్గించి కట్టుకోవాలన్నారు. పోలీసుల అనుమ తులు తప్పక తీసుకోవాలన్నారు. గంగమ్మ జాత రలో అశ్లీల నృత్య ప్రదర్శనలు, రికార్డు డ్యాన్సులు, మైకులు, సౌండ్ బాక్సులు వంటివి ఏర్పాటు చేసి భక్తులను ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతరలో32సీసీకెమెరాలు ఏర్పాటు చేశామని, దొంగతనాలు, మద్యం విక్రయాలు, పేకాట వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ట్రాఫిక్కు అంతరాయం లేకుం డా ఎక్కడికక్కడ చెకోపోస్టులు ఏర్పాటు చేశామని,వాహనదారులుపోలీసులకు సహకరించాలన్నారు. సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఆలయం ముందు భాగం లో బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రక్రియను వేగవంతం చేయాలనిసూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి అనంతపురం గంగమ్మ జాతర

**లక్కిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ జాతర శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఇందుకోసం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే మిఠాయి బండ్లు, చెరకుల బండ్లు ఇక్కడికి చేరుకున్నాయి. గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయప్రత్యేకఅధికారిశ్రీనివాసులు, పూజారులు చెల్లు గంగరాజు, మదన్ మోహన్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. లక్కిరెడ్డిపల్లె సీఐ వెంకటకొండారెడ్డి, ఎస్ఐ రవీంద్ర బాబు బ్బందితో కలిసి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలుచేపట్టారు. అర్చకులు చెల్లు వంశీకులైన చెల్లు గంగరాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదా లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనా ర్ధన్, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ వ్యవసాయానికి కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కూటమిప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పైన మరియు వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్ పైన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కేటాయించిన బడ్జెట్ పైన సుండుపల్లి మండల స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు హర్షం వ్యక్తం చేస్తున్నాం ఈ సందర్భంగా టి సుండుపల్లి మండల ఎంఆర్పిఎస్ నాయకులు ఓ నాగేశ్వర మాదిగ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకుహాస్టల్ విద్యార్థులకు కేటాయించిన బడ్జెట్ ఎంతో సంతోషకరమని విద్యార్థుల భవిష్యత్తుపైఉపయోగపడుతుందనిఅంతేకాకుండానిరుపేదలుఎస్సీ ఎస్టీ వారి జీవన విధానానికి ఉపయోగపడుతుందని కేంద్ర ప్రభుత్వం శ్రీ నరేంద్ర మోడీ వికసితభారత్ కార్యక్రమంలో భాగంగాఅంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం 2047 సంవత్సరానికి స్వర్ణాంధ్ర దిశగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందని హర్షం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఎస్టి బంజారా సంఘం నాయకులు పవన్ కుమార్ నాయక్ ఎంఆర్పిఎస్ గౌరవ అధ్యక్షులు వీర నాగయ్య పాల్గొన్నారు

## నంద్యాల రామయ్య మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అతికారి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోనిఎస్ రాజంపేట గ్రామానికి చెందిన కూటమి పార్టీ సీనియర్ నేత నంద్యాల రామయ్య గురువారం ఉదయం తమ స్వగృహంలో చాతి నొప్పితో చనిపోవడం చాలా బాధాకరమని జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ అన్నారుమండలంలోని ఎస్ రాజంపేట గ్రామానికి చెందిన రామయ్య మృతి పట్ల శుక్రవారం రాత్రి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల రామయ్య మృతి చెందడం చాలా బాధాకరమని ఒకటే విధానం ఒకే పద్ధతిలో ఉన్న గొప్ప వ్యక్తి అని వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మృతి చెందిన నంద్యాల రామయ్య ఆత్మ శాంతి కలగాలని అన్నారుఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు

## పీలేరు డిపో ఆదాయం 1237500 రూపాయులు... డిఎం నిర్మల



**పీలేరు మేజర్‌న్యూస్** : శివరాత్రి సందర్భంగా పీలేరు డిపోకు1237500 రూపాయల ఆదాయం వచ్చినట్లు డిపో మేనేజర్ బి నిర్మల శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఈనెల 26 27 తేదీలలో పీలేరు నుండి తలకోనకు 15 బస్సులు కె.వి పల్లి మండలం బసన్న గారి పల్లి నుండి తలకోనకు మూడు బస్సులు భాకరాపేట నుండి తలకోనకు నాలుగు బస్సులు కలకడ నుండి జరికోనవరకుపదిబస్సులుయర్రావారిపాలెంమండలం బోడెవాండ్ల పల్లినుండితలకోనకుమూడుబస్సులునడిపామని26 వేలకిలోమీటర్లునడపగా ఈ పీకే 47. 64 పైసలు వచ్చిందని ఆమె తెలిపారు.

## ఉచిత కళ్యాణమంటప సేవలో నలమారు చంద్రశేఖర్ రెడ్డి ఫ్యామిలీ, చారిటబుల్ ట్రస్ట్



**పెనగలూరు, మేజర్ న్యూస్ :** పెనగలూరు మండలం ఓబిలి పంచాయితీలోని అత్తగారి పల్లి గ్రామం నందు శ్రీ కోదండ రామస్వామి దేవాలయ సహిత కళ్యాణమండపం 25 సంవత్సరాల క్రిందట నలమారు చంద్రశేఖర్ రెడ్డి గారు స్థాపించడం జరిగింది . ఎవరైనా వివాహాలు చేసుకోదలచిన వారు ఉచితముగా కళ్యాణమండపంలో వివాహాలు చేసుకునే విధంగా వసతి కల్పించారు. అందులో కేవలం విద్యుత్ సర్వీస్ ఛార్జ్ మరియు క్లీనింగ్ చార్జీలు మాత్రమే వసూలు చేస్తూ గత 25 సంవత్సరములుగా సేవలు నిర్వహిస్తూ ఉన్నారు. ఇప్పటివరకు కొన్నివేల వివాహాలు జరిపించినట్లుగా తెలియజేశారు. అందరూ కూడా ఈ సేవలను వినియోగించుకోవలసినదిగా ఆయన తెలియజేస్తూ వివరించడం జరిగింది.

## నేటి నుంచే ఇంటర్మీడియట్ పరీక్షలు

**నందలూరు మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పరీక్షల కాలం మొదలైంది నేటి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదలయ్యాయి. మండలంలో బీసీ గురుకుల కళాశాల,ఆడపూరుగురుకులకళాశాల,నందలూరుప్రభుత్వ జూనియర్ కళాశాల, నాగిరెడ్డిపల్లి బాలికల కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యారు. ఎక్కడా ఎటువంటిఅవాచనేనిసంఘటనసరిపోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.